


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 06-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 101 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నేను ఏ తప్పూ చేయలేదు

- పీఎన్‌బీది ఓ సివిల్ ట్రాన్సాక్షన్
- నీరవ్ మోదీ



దిల్లీ: బ్యాంకింగ్ రంగంలోనే సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 13 వేల కోట్ల కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీ తాను ఏ తప్పూ చేయలేదని అంటున్నారు. నీరవ్‌కు పారిపోయిన ఆర్థిక నేరగాడి ట్యాగ్ ఇవ్వాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పీఎంఎల్‌ఏ కోర్టులో వేసిన పిటిషన్‌కు ఆయన సమాధానమిచ్చారు. దీనికి సంబంధించిన పిటిషన్ విచారణ శనివారం చేపట్టగా నీరవ్ ఈ తరువాయి 2లో..

## కేరళలో భాజపా, ఆర్ఎస్ఎస్ విధ్వంసం సృష్టిస్తున్నాయి

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్: భాజపా, ఆర్ ఎస్ ఎస్ కలిసి కేరళలో విధ్వంసం సృష్టిస్తున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. హక్కుల కోసం పోరాడే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. కేరళలో అల్లర్లకు కారకులైన భాజపా, ఆర్ఎస్ఎస్ నాయకులను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. తరువాయి 2లో..

## సంక్రాంతి తర్వాత రుణమాఫీ పూర్తిచేస్తాం

- వంశధార, నాగావళి అనుసంధానం చేస్తాం
- ప్రతీ ఇంటికీ స్మార్ట్‌ఫోన్ ఇస్తా
- సీఎం చంద్రబాబు నాయుడు హామీ



రాజాం: రాష్ట్రంలో రూ.83వేల కోట్లతో పేదలకు 30 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2004-2014 మధ్య కాలంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం చిన్నాభిన్నమైందని, తాము అధికారం చేపట్టిన తర్వాత రైతులకు రూ.24వేల కోట్ల రుణమాఫీ చేసినట్టు వెల్లడించారు. సంక్రాంతి తర్వాత మిగిలిన రుణమాఫీని పూర్తి చేస్తామన్నారు. శనివారం ఆయన శ్రీకాకుళం జిల్లా రాజాం మండలంలోని పొగిరిలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో మాట్లాడారు. వ్యవసాయంలో 11 శాతం వృద్ధి సాధించినట్టు చెప్పారు. వంశధార, నాగావళి నదులను అనుసంధానం చేస్తున్నామని, అవసరమైతే గోదావరి తరువాయి 2లో..

## బీజేపీతో బాబు కుమ్మక్కౌతున్నారు

- రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు
- చంద్రబాబును ఎవరూ ప్రశ్నించకూడదట
- బిజెపితో కలిసి పనిచేసిందెవరు?
- జగన్‌పై హత్యాయత్నం ఎందుకు చేయించావు?
- ఎమ్మెల్యే రోజా ప్రశ్నలవర్షం



హైద్రాబాద్ : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడానికి నాలుగేళ్లలో ఎన్నిచేయాలో అన్ని చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్కే తరువాయి 2లో..



## ప్రజాసంకల్పయాత్రలో మరో కీలక ఘట్టం

### 3600 కి.మీ. పాదయాత్ర పూర్తి .. 9న భారీ బహిరంగ సభతో ముగుస్తుంది

శ్రీకాకుళం : ప్రజాసంకల్పయాత్ర మరో కీలక ఘట్టానికి చేరుకుంది. అలుపెరుగుని పాదయాత్రికుడు మరో చరిత్రకు నాంది పలికారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడి అరాచక పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కునారిల్లుతున్న సామాన్యులకు సాంత్వన కలిగిస్తూ... వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడబోయే రాజన్న రాజ్యంలో ఎలాంటి మేళ్లు కలుగుతాయో వివరిస్తూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఏడాది కాలంగా చేస్తున్న ప్రజాసంకల్పయాత్రలో శనివారం మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది.

**3600 కి.మీ. పూర్తి చేసిన ప్రజాసంకల్పయాత్ర**

వెల్లువలా జనం వెంటనడువగా... శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని బారువ జంక్షన్ వద్ద వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర 3600 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ఈ సందర్భంగా జననేత.. ఈ మైలురాయికి గుర్తుగా వేప మొక్కను నాటి, పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కీలక ఘట్టంలో భాగమయ్యేందుకు ప్రజలు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు జననేత అడుగులో అడుగేశారు. శనివారం ఉదయం వైఎస్ జగన్ సోంపేట మండలంలోని తురకశాసనం నుంచి 337వరోజు పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి తరువాయి 2లో..

## రుణమాఫీ పేరుతో రాజకీయాలొద్దు



- అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోకూడదు
- పొలాలకు నీరందిస్తే తరాలు బతుకుతాయి
- ఆరు ప్రాజెక్టులకు పీఎం శంకుస్థాపన

పాలము: రుణమాఫీ ద్వారా కాకుండా ఇతర పద్ధతుల ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్‌లా ఓటుబ్యాంకు రాజకీయాలకు తాను పాల్పడంలేదన్నారు. ఝార్ఖండ్‌లో పాలము జిల్లాలోని మండలం డ్యాం సహా ఆరు సాగునీటి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మోదీ.. ప్రధానమంత్రి గృహ ఆవాస యోజన కింద ఐదుగురు లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము ఇళ్ల నిర్మాణ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తోన్న విమర్శలను తిప్పికొట్టారు. తరువాయి 2లో..

## మరోసారి బ్యాంకు ఉద్యోగుల సమ్మెబాట

### బీఈఎఫ్ఐ పిలుపు మేరకు జనవరి 8, 9 తేదీలలో..



దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు మరోసారి సమ్మెబాటపట్టారు. ఉద్యోగ విధానాలపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ 10 ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా వచ్చే వారంలో రెండు రోజుల పాటు సమ్మె చేయనున్నట్లు బ్యాంకు సంఘాలు వెల్లడించాయి.

2019 జనవరి 8, 9 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం(ఏఐబీఈఏ), భారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (బీఈఎఫ్ఐ) పిలుపునిచ్చాయి. ఈ సమాచారాన్ని సదరు యూనియన్లు భారత బ్యాంకుల సంఘానికి(ఐబీఏ)కు అందించాయి అని బీఎస్ఈ ఫైలింగ్ సందర్భంగా ఐడీబీఐ బ్యాంక్ పేర్కొంది. బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది.

గత ఏడాది డిసెంబరు నెలలోనూ బ్యాంకు తరువాయి 2లో..

## హోదాకోసం నిలదీస్తే తప్పా?

- హక్కుల పరిరక్షణకే పోరాడుతాం
- ఎదురుతిరిగితే అణచివేస్తారా?
- ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- ప్రధాని మోదీపై లోకేశ్ మండిపాటు

వార్త 2వ పేజీలో..









# హోదాకోసం నిలదీస్తే తప్పా?

**హక్కుల పరిరక్షణకే పోరాడుతాం .. ఎదురుతిరిగితే అణచివేస్తారా?**

**ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు .. ప్రధాని మోదీపై లోకేశ్ మండిపాటు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ప్రధాని మోదీని నిలదీయడం తప్పా అని మంత్రి లోకేశ్ ట్విటర్ ద్వారా ప్రశ్నించారు. హక్కుల పరిరక్షణ కోసం కేంద్రంపై పోరాటం చెయ్యడం నేరమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుని భాజపా నాయకులు అసభ్య పదజాలంతో తిడుతుంటే సుదీర్ఘ అనుభవం ఉండి, దేశానికి పెద్దన్నగా ఉండాల్సిన ప్రధాని మోదీ గారు నవ్వుతూ ఆస్వాదించడం దేనికి సంకేతమని నిలదీశారు. ఆంధ్రా ఎదురు తిరిగితే అణచివేస్తా అనే ప్రధాని మోదీ ధోరణి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మండిపడ్డారు. ఇటీవల ప్రధాని మోదీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భాజపా నేతలు సీఎంపై అసభ్య పదజాలంతో దూషించడంపై మంత్రి లోకేశ్ ఈ విధంగా స్పందించారు.

అదేవిధంగా ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై ఆంక్షలు విధించడంపైనా లోకేశ్ స్పందించారు. దేశం కోసం ప్రధాని విదేశీ పర్యటనలు ముఖ్యమైనట్టు, రాష్ట్ర భవితకోసం సీఎం విదేశీ పర్యటనలూ ముఖ్యమేనని చెప్పారు. మరి ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై ఆంక్షలు విధించిన కేంద్రం, ప్రధాని విదేశీ పర్యటనలపై కూడా షరతులేమైనా పెట్టిందా?అని నిలదీశారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటనకు ఇటీవల కేంద్రం విదేశాంగ శాఖ కొన్ని ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. నాలుగు రోజులే పర్యటించాలని, ముఖ్యమంత్రితో కలిపి ఐదుగురే వెళ్లాలని తొలుత సూచించింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ముఖ్యమంత్రి సహా మొత్తం 17 మంది ప్రతినిధుల బృందం దావోస్ వెళ్లేందుకు శుక్రవారం అనుమతినిచ్చింది.

## జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న గంటా



భీమునిపట్నం : భీమిలి నియోజక వర్గం ఆనందపురం మండ లం మామిడిలోవ గ్రామములో 6వ విడత జన్మ భూమి మా ఊరు కార్య క్రమంలో మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం అంగ న్వాడీ కేంద్రాల ము ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గ ఇంచార్జీ విజయ్ బాబు, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు,, ఏ.ఎం.సీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురిమన లీలావతి, జిల్లా కార్యదర్శి డి. పద్మావతి, మాజీ ఎం .పి.పి కోరాడ రాజబాబు, అనందపురం ఎం.పి.పి చెన్నా వరలక్ష్మి, నర్సింగ రావు, వైస్ ఎంపీపీ మీసాల సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బిఆర్‌బి.నాయుడు, మాజీ సర్పంచ్ బల్లిరెడి చంటి సుజాత, మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ, కాకర రమణ, పాండంగి అప్పారావు, గంట్రెడ్డి సోమునాయుడు ఐ.సి.డి.ఎస్.పి.ఓ. పి.క్రిష్ణవేణి, జన్మభూమి సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ కావలి

**జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు**



కంచరపాలెం : ప్రభుత్వ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజల సమస్యలు ప్రజ ప్రతినిథులు , సంబంధిత అదికారులు నేరుగా తెలుసుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పేర్కొ న్నారు. ఈమేరకు జీవీఎంసీ 37 వ వార్డు పరిది కైలాసపురం డి .ఎల్ .బి గ్రౌండ్స్ వద్ద శనివారం ఉదయం నిర్వ హించిన జన్మ భూమి -మాఊరు కార్యక్రమంలో పాల్గున్న ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ ముఖ్యంగా గడచినా ఐదేళ్లలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని అదేవిదంగా నియో జక వర్గం లో ఎన్నో అభివృధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించామన్నార .ప్రజా సేవ చేయడానికే రాజ కీయాల్లోకి వచ్చానని రాజకీయా లకు అతీతంగా ప్రజా సేవ చేశానని అన్నారు. అంతకు ముందు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 పరిధి లో ఉన్న గర్భిణీ స్త్రీ లకు సీమంతం నిర్వహించి పసుపు కుంకుమలు అందజేశారు. అనంతరం సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో జన్మభూమి-మాఊరు ప్రత్యేక అదికారి జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ మూర్తి, ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్వైజర్ రాజేశ్వరి, టీడీపీ నాయకులు గంకల అప్పరావు వివిద శాఖల అదికారులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాపురంలో 49వ వార్డులో జన్మభూమి కార్యక్రమాలు



మల్కాపురం: మల్కాపురంలోని 49వ వార్డు త్రినాధపురంలో ప్రభుత్వ జన్మభూమి గ్రామసభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 49వ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత టీ.డీ.పీ పారీంటకే దక్కుతుందని, ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు జన్మభూమి కార్యక్రమం ద్వారా మరోసారి ప్రజల ముందుకకు వచ్చారని అన్నారు. సంక్షేమ పథకాలు అందని వారు ఈ జన్మభూమి కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలాపు జోగిబాబు, బిల్లు కలెక్టర్ నాగుశ్వరరావు, తోట లక్ష్మి, శ్రీలక్ష్మి, కాకిపోలిరెడ్డి, వార్డులోని, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులే హాజరు కావాలి

గొలుగొండ : ఒకే ఉపాధ్యాయుడు పని చేస్తున్న పాఠశాల నుంచి విద్యార్థులను వదిలి జన్మభూమి కార్యక్రమానికి వెళ్లవద్దని గొలుగొండ ఎంఇఒ టి.అమృతకుమార్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమికి ఉన్నత పాఠశాల నుంచే ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలను వదిలి ఉపాధ్యాయులు జన్మభూమికి రానవసరం లేదని ఆయన చెప్పారు.

## కేథరిన్ విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు మృతి



భీమునిపట్నం : కేథరిన్ విద్యా సంస్థల డైరెక్టర్ తల్లి,సంస్థ వ్యవ స్థాపకురాలు ఫ్రొఫెసర్ సత్య బాలరతన్ రాజు శనివారం విశాఖ ప్రైవేట్ ఆసుపత్రిలో పరమ పదించారు. ఆమె గత కొద్ది కాలం క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. శనివారం ఉదయం ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు శనివారం సాయంత్రం గల్లీ రోడ్డు కేథరిన్ విద్యా సంస్థల ఆవరణలో జరుగునని విద్యాసంస్థల అధికారి తెలిపారు.

## పైసల్ కొట్టు...టెంటు పెట్టు

అరకులోయ : అరకు పరిసర ప్రాంతంలో విచలవిడిగా టెంట్లు పెట్టి దూరప్రాంతాల నుండి వచిన పర్యాటకుల దగ్గర నుండి టెంటు నిర్వహకులు బారి మొత్తంలో అధిక పైసలు వసులు చేస్తున్నారని పలువురు స్తానీకులు కొంతమంది పర్యాటకులు అంటున్నారు మనిషికి 500 రూపాయల నుండి 1000 రూపాయల వరకు టెంటు నిర్వహకులు డిమాండ్ చేస్తున్నారు అంటున్నారు.గత అక్టోబర్ నవంబర్ నెలలో లంబసింగ్ ఏరియాలో టెంట్లు పెట్టినప్పుడు గిరిజన సాంప్రదాయనికి విరుద్ధంగా కొంతమంది త్రాగి,తందనాలాడటం సగం బట్టలతో నాట్యాలు చేసింది పత్రికల్లో వచాయి వాట్సప్ వచిన విషయం అందరికి తెలిసిందే అయితే అరకులోయలో పెట్టిన టెంటు హౌస్ లలో కూడ మద్య రాత్రులు నగ్న నాట్యాలు చేస్తున్నారనీ పలువురికి సమచారం రాత్రి సమయంలో టెంటు హౌసులో నిద్రిస్తున్న పర్యాటకులకు తేలో,విషసర్పాలు,జంతువులు వంటివి దాడి చేస్తే పరిస్తితి ఏమిటి అని పలువురు ముక్కున వేల్లేసుకుంటున్నారు.అసలు ఈ టెంట్లు ఏ విధంగా పెట్టారు దీనికి ఎవరు పూర్తి అనుమతులు ఇస్తున్నారు ఏ విధంగా ఇచారు ఒక లాడ్జి కట్టుకుంటే అన్ని రకాల ఆధారాలు,కాగితాలు లైసెన్స్,జి.ఎస్.టి రిజిస్ట్రేషన్,లేబర్ ధ్రువీకరనపత్రం ఉంటేనే లాడ్జి పెట్టుకొని వ్యాపారం చెయ్యలి అలాంటిది ఈ టెంట్లకు సరైన ఆధారాలు ఉన్నయా లేదా ఏ విధంగా ఈ టెంట్లు పెట్టారు అని పలువురికి సందేహమే.అధికారులు ప్రజాప్రతినిధుల అండా దండాలతో ఇష్టారాజ్యంగా టెంట్లు పెట్టారని పలువురు అంటున్నారు.

## హోదా అడిగితే సస్పెండ్ చేయడం తగదు

**ఎంపీ అవంతి**



అనకాపల్లి : ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తే సభనుండి సస్పెండ్ చేయడం తగదని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఎన్టిఆర విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పింఛారు. అనంతరం ముత్తంశెట్టి ఈ ఆంధోలనలో పాల్గొన్న కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించి ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేసారని ధ్వజమెత్తారు. ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంపై కక్ష సాదింపు దోరణితో వ్యవహరిస్తుందని మోడీ ప్రభుత్వంపై విమర్సిలు గుప్పించారు. అలాగే జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి శాసన సభ్యులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరింఛారు. ప్రజలు అన్ని విషాయలను గమనిస్తున్నారని అన్నారు. జనసేన, వెఎస్ఆర్ కాంగ్రస్‌పార్టీతో కుమ్మక్కై తెలుగుదేశంపార్టీని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తే తీవ్ర స్ధాయిలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కొణతాల వెంకటరావు, డాక్టర్ కాంద్రేగుల సత్యవతి, మళ్ల సురేంద్ర, పాలిమేర నాయుడు, మాజీ జెడ్పీటీసీ పొల్నాటి అప్పారావు, గుత్తా ప్రభాకరచౌదరి, దాడి జగన్, ఎల్లంకి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వాని వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కటౌట్‌లు, ఫ్లెక్సీలకు అనుమతి తప్పనిసరి

**మున్సిపల్ కమిషనర్ సురేంద్ర**

నర్సీపట్నం : కటౌట్‌లు, ఫ్లెక్సీ బ్యానర్ల ఏర్పాటుకు మున్సిపల్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో లెక్కకు మించి, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీ బ్యానర్లు అన్నింటిని తక్షణం తొలగించాని మున్సిపల్ పరిపాలనశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ అయ్యే అవకాశం ఉండటంతో ప్రతీ మున్సిపాలిటీలో అడ్వర్టైజ్‌మెంట్ టాక్స్ చెల్లించితగిన ముందస్తు అనుమతి తీసుకున్న కటౌట్‌లు, ఫ్లెక్సీ బ్యానర్లు తప్ప, మిగతా వాటి అన్నింటిని తొలగించాలని డిఎంఎ ఆదేశించారని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## నేను ఏ తప్పూ చేయలేదు

విధంగా స్పందించారు. నేను ఏ తప్పూ చేయలేదు. పీఎన్‌బీ కుంభకోణం ఓ సివిల్ ట్రాన్సాక్షన్. అదంతా ఓ తప్పుల తడక. భద్రతా పరమైన కారణాల వల్లే నేను భారత్ తిరిగి రాలేకపోతున్నాను అని నీరవ్ సమాధానమిచ్చారు. పీఎన్‌బీ కుంభకోణంలో నిందితుడిగా ఉన్న నీరవ్‌పై ఇప్పటికే ఇంటర్‌పోల్ అధికారులు రెడ్ కార్నర్ నోటీసులను జారీ చేశారు. అతడిని భారత్ తిరిగి రప్పించేందుకు ఈడీ, సీబీఐ అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. నీరవ్ బ్రిటన్‌లోనే తలదాచుకుంటున్నట్లు ఆ దేశ వర్గాలు ఇటీవల భారత్ ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు.

నీరవ్‌తో పాటు మరో నిందితుడైన మెహుల్ ఛోక్సీని భారత్ రప్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఈడీ అధికారులు ఛోక్సీ గీతాంజలి గ్రూప్‌నకు చెందిన ఓ ఫ్యాక్టరీని జప్తు చేసింది. రూ.13కోట్లకు పైగా విలువైన ఈ కర్మాగారం థాయలాండ్‌లో ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకూ రూ.4,765కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.

## కేరళలో భాజపా, ఆర్ఎస్ఎస్ విధ్వంసం సృష్టిస్తున్నాయి

శబరిమల విషయంలో సుప్రీం కోర్టు తీర్పును సీపీఐ స్వాగతిస్తోందని చెప్పారు. ట్రిపుల్ తలాక్ విషయంలోనూ సుప్రీం తీర్పును ఆహ్వానిస్తోందని తెలిపారు. ట్రిపుల్ తలాక్ బిల్లులో మార్పులు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రఫేల్ అంశంపై జేపీసీ వేయడానికి భాజపాకు అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. దేశంలోని వ్యవస్థలన్నింటినీ మోదీ నాశనం చేస్తున్నారని ఆరోపించారు.

## సంక్రాంతి తర్వాత రుణమాఫీ పూర్తి చేస్తాం

జలాలను శ్రీకాకుళం జిల్లాకు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 1.30 కోట్ల మందికి భూ ఆరోగ్య కార్డులు పంపిణీచేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ స్మార్ట్‌ఫోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆదరణ పథకంపై 64 శాతం మందికి, పింఛన్లపై 72 శాతం, తాగునీటిపై 49శాతం, ఉపాధి హామీ పథకంపై 43శాతం, రుణమాఫీపై 57శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని చంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కళా వెంకట్రావు, అచ్చెన్నాయుడు, ఎంపీలు అశోక్‌గజపతిరాజు, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతో బాబు కుమ్మక్కైతున్నారు

రోజా అన్నారు. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను కూడా గౌరవించను అంటున్నారంటే చంద్రబాబును ఏమనాలని ప్రశ్నించారు. దొంగల్ని, ఆర్థిక నేరగాళ్లను కాపాడే అడ్డాగా ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు మార్చేశారని నిప్పులు చెరిగారు. 100 శాతం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం చంద్రబాబే చేయించారనడానికి, ఆయన మాటలే నిదర్శనమన్నారు. ఇదంతా ఆపరేషన్ గరుడ అని సినిమాలు లేని శివాజీ అనే నటుడితో చెప్పించారని ఆరోపించారు. ఈ కేసులో ఇప్పటి వరకు అతన్ని ఎందుకు విచారించలేదని మండిపడ్డారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో రోజా మాట్లాడుతూ... 'చంద్రబాబు హిట్లర్‌లా, నియంతలా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబును ఎవరూ ప్రశ్నించకూడదు. మహిళను కాకినాడలో పట్టుకుని ఫినిష్ చేస్తానని గూండాలా బెదిరించారు. అసెంబ్లీలో కూడా చాలాసార్లు ప్రతిపక్షాన్ని లేకుండా చేస్తానని బెదిరించారు. కేంద్ర పరిధిలో ఉన్న ఎయిర్ పోర్టులో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని హత్య చేస్తే నేరం కేంద్రంపైకి పోతుందని చంద్రబాబు ప్లాన్ చేశారు. ఎన్ఐఏ విచారణకి నిందితుడు శ్రీనివాస్‌కు లేని బాధ చంద్రబాబు, లోకేష్‌కు ఎందుకు? మీకు బాధ లేనపుడు ఆ కేసును ఎన్ఐఏకి అప్పగించాలి. రెస్టారెంట్ ఓనర్ హర్షవర్ధన్ చౌదరి చంద్రబాబు బినామి. ఆ రెస్టారెంట్‌ను ప్రారంభించింది చంద్రబాబే. దాడికి ఉపయోగించిన కత్తి ఎంతో కాలంగా అక్కడ ఉంచారు.

ఎన్ఐఏకి కేసు అప్పగించాలని ఆ అధికారులు కోరితే రాష్ట్ర పోలీసులు సహకరించడం లేదంట. హత్యాయత్నం వెనక ఉన్న వారు హర్షవర్ధన్ చౌదరిగాని, శివాజి చౌదరిగాని అందర్నీ బయటకు లాగాలి. వైఎస్ జగన్, బీజేపీతో కలసి కుట్ర చేస్తున్నారంటారు. బీజేపితో కలసి ఎన్నికలకు వెళ్లింది ఎవరు? ప్రభుత్వంలో కలసి పనిచేసింది మీరు కాదా? చంద్రబాబు ఎప్పటికి మా మిత్రుడే అని రాజ్‌నాథ్ సింగ్ లోక్ సభలో చెప్పారు. బీజేపీతో లాలూచి పడింది చంద్రబాబే. మోదీకి ఊడిగం చేస్తోంది చంద్రబాబే. ఏపీలో వేల కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. బీజేపీపై బురద జల్లి బయటకు వెళ్లడం మళ్లీ అధికారం కోసం బీజేపీతో పొత్తు పెట్టుకుంది మీరు కాదా? మహారాష్ట్ర బీజేపి మంత్రి భార్యను టీటీడీ బోర్డు మెంబర్ చేసింది మీరు కాదా? రేపు ఏమైనా కేసులు వస్తే ఆయనతో పనిచేయించుకోవడానికేనా? కేంద్రంపై యుద్ధం అని చెప్పి నీతి అయోగ్ మీటింగ్‌కు వెళ్లి వంగి వంగి దండాలు పెట్టింది చంద్రబాబు కాదా? ఎన్టీఆర్ బయోపిక్‌కు క్లాప్ కొట్టింది వెంకయ్యనాయుడు కాదా? కర్ణాటక ఎన్నికలయ్యాక నన్ను అరెస్ట్ చేయబోతున్నారని, మీరు నన్ను రక్షించుకోవాలని ప్రజలను కోరలేదా? ఈరోజు వరకు మిమ్మల్ని అరెస్ట్ చేయలేదు అంటే అర్థం ఏంటి? లాలూచి కాదా? శంకర్రరావు, ఎర్రన్నాయుడుతో కుమ్మక్కై కేసులు పెట్టించినా ధైర్యంగా వైఎస్ జగన్ ఎదుర్కొంటున్నారు.

కిడారి సర్వేశ్వరరావును హత్య చేస్తే ఎన్ఐఏకి అప్పగించింది మీరు కాదా? అది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం కాదా? ఎమ్మెల్యేను రక్షించుకోలేని చేతకాని దద్దమ్మ చంద్రబాబు. కిడారి సర్వేశ్వరరావు కేసును బదిలి చేసినట్టే వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసు ఎందుకు ఎన్ఐఏకి ఇవ్వడం లేదు. శాంతిభద్రతలు రాష్ట్ర పరిధిలోనివి అంటున్నారు. మరి మీ చుట్టు ఉన్న జెడ్ కేటగిరి భద్రత కేంద్రం కల్పించిందే కదా. వారిని నీ చుట్టు ఎందుకు ఉంచుకుంటున్నావు?. వారిని పంపించేయి. తిరిగి అధికారంలోకి రాను అని భావించి చంద్రబాబు ఎయిర్ పోర్ట్‌లో భౌతికంగా వైఎస్ జగన్‌ను లేకుండా చేయడానికి ప్లాన్ చేసినా, భగవంతుడి దయ వల్ల ఆయన బయటపడ్డార'ని అన్నారు.

## ప్రజాసంకల్పయాత్రలో మరో కీలక ఘట్టం

రాజన్న తనయుడి పాదయాత్ర పాలవలస, కొర్లాం మీదుగా బారువ కూడలి వరకు కొనసాగింది. అక్కడి నుంచి లక్కవరం చేరుకోగానే పాదయాత్ర ముగుస్తోంది. జనం మద్దతుతో దిగ్విజయంగా ముందుకు సాగుతున్న జగన్ పాదయాత్ర.. 9న ఇచ్ఛాపురంలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.

## మరోసారి బ్యాంకు ఉద్యోగుల సమ్మెబాట

ఉద్యోగులు సమ్మె చేసిన విషయం తెలిసిందే. వేతన సవరణ, పెన్షన్‌తో పాటు ఇతర సమస్యల పరిష్కారానికై అఖిల భారత బ్యాంక్ అధికారుల సంఘం (ఏఐబీఓసీ) ఇచ్చిన పిలుపు మేరకు డిసెంబరు 21న బ్యాంకుల అధికారులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఆ తర్వాత బ్యాంక్ ఆఫ్ బరోడాలో విజయా బ్యాంక్, దేనా బ్యాంక్‌ల విలీనానికి వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది డిసెంబరు 26న సమ్మె చేపట్టారు.

## రుణమాఫీ పేరుతో రాజకీయాలొద్దు

ప్రధాని పేరుతోనే తాము పథకం అమలు చేస్తున్నట్టు చెప్పారు. తదుపరి ప్రధాని ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. రైతు రుణమాఫీ పేరిట రాజకీయాలు చేయడాన్ని మోదీ తప్పుపట్టారు. ప్రధానమంత్రి సించాయ్ పరియోజన కింద 99శాతం పనులు పూర్తి చేస్తున్నామని మోదీ అన్నారు. తాను రాజకీయం చేయాలనుకుంటే లక్ష కోట్లు రుణమాఫీ కింద రైతులకు ఇచ్చేసేవాడినని, కానీ, తాను రైతులను మోసం చేసే పాపానికి ఒడిగట్టనని చెప్పారు. రుణమాఫీ చేస్తే కేవలం ఒక ఏడాదే ఉపశమనం ఉంటుందని పేర్కొన్నారు. అదే లక్ష ఎకరాలకు నీరు వస్తే భవిష్యత్తులో ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అన్నదాతలు అప్పుల్లో కూరుకుపోకుండా తాము పనిచేస్తున్నామని, ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా రైతుల సామర్థ్యాన్ని పెంచే విధానాలను అనుసరిస్తున్నట్టు ప్రధాని చెప్పారు. పొలాలకు నీరందిస్తే తరాలు బతుకుతాయన్నారు.

## పవన్ కళ్యాణ్ ను అనకాపల్లిలో పోటీకి ఆహ్వానించాం



అనకాపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని కోరామని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం తెలిపారు. శనివారం సాయంత్రం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడలో పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమీక్షా సమావేశానికి పార్టీ నాయకులతో కలిసి హాజరైనట్టు చెప్పారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ తరపున నిర్వహిస్తున్న కార్యక్రమలు వివరించామన్నారు. పవన్ కళ్యాణ్ ఇక్కడ పోటీ చేయడం వల్ల పక్క జిల్లాల్లో సైతం పార్టీ బలం మరింత పుంజుకుని మరిన్ని ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. తమ పార్టీలో పని చేస్తున్న ఒక వైద్యుడు తనపై ఏవో కేసులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అయితే తనపై ఎలాంటి కేసులు లేవన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ఎంతో ఓపికతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పని చేస్తున్న తన సహనాన్ని పరీక్షించేలా వ్యవహరించడం సరికాదన్నారు. అలాగే ఈ సారి ఎన్నికల్లో స్థానికుల మధ్య మాత్రమే పోటీ జరగాలని, దానికి గాను వలస పక్షులను వెంటాడి తరిమికొట్టే బాధ్యత అనకాపల్లి ప్రజలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. డబ్బులు, మద్యం పంపిణీ చేసి రాజకీయాలు చేసే నాయకులకు ఈ ఎన్నికలు తగిన గుణపాఠం నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు మాట్లాడడం రాని వ్యక్తి తన రాష్ట్రం కాని రాష్ట్రంలో జిల్లా కాని జిల్లాలో అనకాపల్లి నుంచి పోటీ చేయాలని తహతహలాడుతున్నాడని, అతని అర్హత ఏమిటో ప్రజలే తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లిలో దోచుకుని, ఆ తర్వాత భీమిలి వెళ్లి అక్కడ కూడా అందినంతా మింగేసి ఇప్పుడు అలాంటి డబ్బులు ఇక్కడ పంచి ఎన్నికల్లో పోటీ చేయాలని చూస్తే అనకాపల్లి ప్రజలు అంత సులువుగా స్వాగతం పలికే పరిస్థితి లేదన్నారు. జనసేన లో చేరిన దగ్గర నుంచి నేటి వరకు ఒకేలా పని చేస్తున్నానని, ఎలాంటి పదవులు ఆశించి కాదని చెప్పారు. రాజకీయాల్లో సమ్మూల మార్పులు పవన్ కళ్యాణ్ తో సాధ్యమని అందుకే ఆయనను అనకాపల్లి నుంచి పోటీ చేయాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాంద్రేగుల సునీల్, సురభి హరీష్, మళ్ల రాజా, పాము పైడిరాజు, వేలం నూకరాజు, జ్యోతుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6న 'సృజన' కూచిపూడి రంగప్రవేశం

## పద్మభూషణ్ అవార్డు గ్రహీతలు కనక్ రేలే, రాజా, రాధా రెడ్డిల రాక



విశాఖపట్నం: యువ కూచిపూడి నాట్య కళాకారిణి, గాయిత్రి విద్యాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సృజన కలకోట కూచిపూడి రంగ ప్రవేశం ఆదివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో జరుగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో యునెస్కో వారి అంతర్జాతీయ నాట్య మండలి సభ్యత్వం, ఐఎస్ఓ 9001-2008 యోగ్యతాపత్రం కలిగిన ఏకైక సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక ప్రిన్సిపాల్, ప్రముఖ నృత్య పరికల్పనా నిపుణురాలు కేవీ లక్ష్మి శుశ్రూషలో గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా కూచిపూడి నాట్య విద్యనభ్యసిస్తున్నారు. ఇంటర్నేషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ ఎక్స్‌లెన్సీ అవార్డు గ్రహీత, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాస పత్రిక ముఖ్య సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ (గౌడ్) నిర్దేశకత్వంలో జరిగే ఈ రంగ ప్రవేశం ఉత్సవానికి డాక్టర్ కనక్ రేలే, 'పద్మభూషణ్' డాక్టర్ రాజా రెడ్డి, రాధా రెడ్డి హాజరవుతారు.

### ఇళ్ల పట్టాల పంపిణీకి

# సీఎంకు కృతజ్ఞతలు

కంచరపాలెం: వార్డులో నిరుపేదలైన 8,500 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినందుకు ప్రజల తరుపున రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎంబీసీ ఛైర్మెన్ కాకి గోవిందరెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం 37 ,35 వార్డులలో జరిగిన 6వ విడత జన్మభూమి - మన ఊరు కార్యక్రమంలో భాగంగా వీరంతా వార్డులో కలియతిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చంద్రన్న బీమా ,చంద్రన్న పెళ్లి కానుక ,నిరుద్యోగ భృతి ,బీసీ లోన్లు ,ఎస్సీ లోన్లు ,బీసీ సంక్షేమ పథకాలు, అంగన్వాడీల ద్వారా పిల్లలకు ,గర్భిణీలకు పోష్టికాహారం పంపిణి ,పుట్టిన బిడ్డలకు ఎన్టీఆర్ కిట్లు ,విద్యార్థులకు స్కాలర్షిప్‌లు ఇలా 114 సంక్షేమ పథకాలు పెట్టిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన తన అనుభవంతో , సమయస్ఫూర్తితో మేధాశక్తితో ,అనేక కష్టాలను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టారు

కాబట్టి ప్రజలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మనరాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి నారా చంద్రబాబు నాయుడుని ఎన్నుకొని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# వైభవంగా ముగిసిన మార్గశిర మాసోత్సవాలు



బురుజుపేట: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారికి నిర్వహించిన మార్గశిర మాసోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. యదా విధిగా శ్రీచక్ర నవావరణార్చన, లక్ష్మీ హెూమము మరియు సామూహిక అష్టోత్తర శత నామ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు కనక మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 2,000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ఆహూతులను అలరించింది. రాత్రి నిర్వహించిన దీపాలంకరణ కనుల విందు గొల్పింది. పై కార్యక్రమములలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.జె. మాధవి దంపతులు, ఆలయ ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌వి రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, పి. రామారావు, ఎస్. సూర్యకుమారి, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎంసెట్, జెఈఈ ర్యాంకర్లుకు

# గీతం ఫీజు రాయితి

సాగర్‌నగర్: జాతీయ స్థాయిలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించే ప్రవేశ పరీక్ష (గ్యాట్ -2019) టాప్ ర్యాంకర్లతో పాటు జెఈఈ మెయిన్ జాతీయ ప్రవేశ పరీక్ష, ఎంసెట్ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన వారికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ ప్రవేశాలలో ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు.

ముఖ్యంగా జెఈఈ మెయిన్ జాతీయ ప్రవేశ పరీక్షలో మొదటి 250 ర్యాంకర్లకు ఉచితంగా ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం కల్పిస్తామని, ఎంసెట్‌లో మొదిటి 50 ర్యాంకర్లుకు ఉచితంగా ఇంజనీరింగ్ చదివే అవకాశం లభిస్తుందన్నారు.

***ఏప్రిల్ 10 నుంచి గ్యాట్ -2019***

ఈ ఏడాది ఎప్రిల్ 10 నుంచి 22 వ తేదీ వరుకు జాతీయ స్థాయిలో 50 కేంద్రాలలో గీతం ప్రవశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు.

గీతం దరఖాస్తులు ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ శాఖలలో లభిస్తాయని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో www.gitam.edu ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 30వ తేదీలోగా అందజేయవలసి ఉంటుందని సూచించారు.

# తాగునీటి సమస్యపై మంత్రికి టీడీపీ నాయకుల వినతి



మధురవాడ: మహా విశాఖ 4 ,5 వార్డుల్లో రానున్న వేసవికి తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాస రావును కోరారు. శనివారం ఆయన నివాసంలో కలిసిన స్థానిక 4 ,5 వార్డు నాయకులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు .ఇప్పుడు అంతంత మాత్రంగా నీటి సరఫరా జరుగుతోందని , భూగర్భ జలాలు లేక బోర్లు కూడా అడుగంటి పోతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న వేసవిలో తాగునీటి సమస్య జఠిలమౌతుందని నాయకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రస్తుతం వున్న బోర్ల మట్టాన్ని పెంచాలని ,అలాగే 4వ వార్డు పరిధిలో వున్న తూమురుగెడ్డ రిజర్వాయర్‌లోని నీటిని శుద్ధి చేస్తే ఆ నీరు ప్రజలకు ఉపాయాగపడుతుందని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకొంటానని తెలిపారు ,ఆలాగే నీటి సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపడతానని నాయకులకు మంత్రి హామీ ఇచ్చారు, మంత్రిని కలిసిన వారిలో దాసరి శ్రీనివాస్ ,షైక్ సుభాని, పిల్ల నరసింగ రావు ,పిల్ల వెంకట రావు ,సూర్య ప్రకాష్ తదితరాలు వున్నారు.

### గీతం విద్యార్థులతో చైనా కంపెనీ

# ప్రాంగణ నియామకాలకు ఆసక్తి



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించడానికి ఆసక్తి చూపుతూ చైనాకు చెందిన అప్టో ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ లిమిటెడ్ మానవ వనరుల విభాగం నిపుణుల బృందం శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి సమిపంలో నెలకొల్పనున్న తమ కంపెనీలో వివిధ ఉద్యోగాల నిమిత్తం ఈ పర్యటన జరిపినట్లు నిపుణుల బృందం పేర్కొంది.ఆప్టో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రీసోర్స్ నిపుణుల పట్ల తమ కంపెనీ ఆసక్తితో ఉందని బృందం పేర్కొంది.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం అంతర్జాతీయ వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.కిషన్ తదితరులు చైనా ప్రతినిధులతో సమావేశం అయ్యారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఈ ఏడాది రెండు వేల మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఇన్‌ఛార్జి వి.సి. తెలిపారు.

అంతర్జాతీయ స్థాయలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పేరు ప్రఖ్యాతులు గుర్చి తెలుసుకుని ప్రాంగణ నియామకాల పట్ల ఆసక్తితో ఉన్నట్లు చైనా ప్రతినిధులు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ట్రైనింగ్ ప్లేస్ మెంట్ విభాగ అధికారులతో చైనా ప్రతినిధి బృందం సమావేశం ఆయింది.

### మార్కెట్‌లో ఉక్కు అమ్మకాల

# లక్ష్యాలను అధిగమించాలి

## స్టీల్ ప్లాంట్ సీఎండీ పికె.రథ్



విశాఖపట్నం: మార్కెట్‌లో విశాఖ ఉక్కు అమ్మకాల లక్ష్యాలను అధిగ మించేందుకు వ్యూహాత్మంగా వ్యవహరించి నెంబర్ వన్ స్థానాన్ని కైవశం చేసుకోవాలని స్టీలు ప్లాంట్ సీఎండీ పికె.రథ్ కోరారు. స్టీలు ఉత్పత్తుల అమ్మకాలు, లక్ష్యాలు, మార్కెట్‌లో ఏ స్థాయిలో విశాఖ స్టీలు అమ్మకాలు జరుగుతున్నాయనే అంశంపై రీజనల్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పోటీ మార్కెట్‌లో ఆర్ఐఎన్ఎల్ అమ్మకాలను ఒక సవాల్‌గా స్వీకరించి లక్ష్యాలను పూర్తిస్థాయిలో అధిగమించాలన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్టీలు ఉత్పత్తి, అమ్మకాలను పెంచుకోవాలని ఆదేశించారు. ఉత్పత్తి విషయంలో ఎంత కావాలన్నా స్టీలు తయారు చేయడానికి ఆర్ఐఎన్ఎల్ సిద్ధంగా వుందని, దానిని దృష్టిలో పెట్టుకొని అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకొని మరీ అమ్మకాలను పెంచుకోవాలన్నారు. వివిధ రకాల ఉత్పత్తులను సరఫరా చేసేందుకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్టు కూడా తెలియజేశారు. అమ్మకాలు పెంచేందుకు ఆర్ఎంలకి కావాల్సిన సదుపాయల విషయంలో పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని సీఎండీ వివరించారు. ఆర్ఐఎన్ఎల్ పి రాచాదురి, డైరెక్టర్ (కమర్షియల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో ఆర్ఐఎన్ఎల్ ముందుందని పేర్కొన్నారు. ప్రాథమిక ఉక్కు ఉత్పత్తిదారుల పోటీ వంటి వివిధ కారణాల వలన, ఉక్కు ధరలు తగ్గుతున్నాయన్నారు. అయినప్పటికీ మార్కెట్ వాటా కైవశం చేసుకోగలుగుతున్నామన్నారు. పటిష్టమైన మార్కెటింగ్ వ్యూహాలు, సమన్వయంతో కూడిన ప్రయత్నాలు వేగంగా నిర్ణయం తీసుకోవడమే లక్ష్యాలను చేరుకోవటానికి, 4వ త్రైమాసికంలో పర్యావరణాన్ని నిలబెట్టుకోవచ్చని ఆయన చెప్పారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా లాజిస్టిక్స్‌పై దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్.కె. చక్రబర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్) మాట్లాడుతూ, ప్రస్తుతం మార్కెట్‌లో స్టీలు ఉత్పత్తి, అమ్మకాలు తదితర అంశాలలో ఆర్ఐఎన్ఎల్ ఏ స్థాయిలో ఉందో వివరించారు. కార్యక్రమంలో స్టీలుప్లాంటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 7వ తేదీన

## విద్యుత్ టారిఫ్‌పై ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

విశాఖపట్నం: ఈ నెల 7వ తేదీన 2019-20 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సప్లై వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ఎఆర్ఆర్) మరియు వీలింగ్ ఛార్జీల టారిఫ్ (ఎఫ్‌పిటి), ఏపీ ట్రాన్స్‌కో సమర్పించిన నాల్గవ నియంత్రణ కాల వ్యవధి (2019 - 20 నుండి 2023 - 24) వరకు యస్ఎల్‌డిసి పనికి మరియు దాని సరఫరా వ్యాపార నిమిత్తము, ప్రతిపాదిత రేట్లు (ఎఫ్‌పిటి) (సరఫరా రేట్లు) వివరాలు దాఖలు చేయుటకు మరియు బహుళ సంవత్సర సరాసరి ఆదాయ అవసరాలు (ఏఆర్ఆర్) ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణ ఏపీఈఆర్సీ నిర్వహిస్తుందని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ వై.యస్.ఎన్.ప్రసాద్ తెలిపారు.

## ఈ నెల 8 ,9 తేదీలలో దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



అచ్యుతాపురం : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 8 ,9 తేదీలలో నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు .శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నుండి బ్రాండిక్స్ వరకు సిఐటియు అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు .స్థానిక సెజ్ లో బ్రాండిక్స్ ,పార్మా పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగ భద్రత ,కనీసవేతనాలు అమలుచేయాలని ,నిర్వాసితలకు ,స్థానికులకు ఉపాధి కలిపించాలని ,ఆశ ,మిడ్డే మీల్ ,అంగన్వాడీ కార్యకర్తలను ఉద్యోగులుగా గుర్తించాలిని ,ఆటో ,ముఠా ,బిల్డింగ్ కార్మికులకు పింఛన్ సౌకర్యం కలిపించాలనే జరిగే సమ్మె లో కార్మికులందరూ పాల్గొనాలన్నారు .ఈ ర్యాలీలో సిఐటియు కార్యదర్శి రొంగలి రాము ,కె సోమునాయిడు ,జి దేముడునాయుడు ,గంగరాజు ,ఆర్ దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు .

# ఎన్టీపీసీ సహకారముతో స్టడీమెటరీయల్స్ పంపిణీ



పరవాడ: మండలంలోని ఎన్టీపిసి సియస్ అర్ నిదుల్లోనిబాగంగా వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెం,మెట్టపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్దులుకు శనివారము స్టడీమెటరీయల్స్ పుస్తకాలును 900మందికిదీపికా లేడిస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మోసిమండల్ చేతులుమీదగా పంపిణీచేసారు.అనంతరము మాట్లడుతూ మూడు నెలల్లోజరగబోయే పదోతరగతిపరీక్షలు దృష్టిలోపెట్టుకోనిఈస్టడీ మెటరీయల్స్ పంపిణీ చేయడంజరిగిందన్నారు.

విద్యార్దులు అందరూ బాగాచదివి ఉన్నతమార్కులు సాదించాలని ఈసందర్భంగాఅన్నారు.ఈకార్యక్రమంలో అనంత జగన్నాదం,పలు పాఠశాలల ప్రాదానోపాద్యాయులు తథితర్లు పోల్గోన్నారు.

# సామాజిక విభాగంలో 2019-2021 మాస్టర్స్ ప్రోగ్రామ్

విశాఖపట్నం: అజీమ్ ప్రేమ్జీ యూనివర్శిటీ విద్య, అభివృద్ధి, సంబంధిత రంగాలలో కీలక రంగాలలో సామాజిక రంగంకు దోహదం చేస్తున్న తాజా, అనుభవజ్ఞులైన పట్టభద్రుల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. రెండు సంవత్సరాల పూర్తి పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాములు మరియు ఒక సంవత్సర కార్యక్రమం (లా అండ్ మెమోరిటీలో) భారతదేశ విద్య మరియు సాంఘిక రంగాలకు గణనీయంగా దోహదపడే సమర్థ మరియు కట్టుదిట్టమైన నిపుణులను అభివృద్ధి చేయడమే. విద్యార్థులు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఒక లిఖిత పరీక్ష మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులు ఎంపిక చేయబడతారు. పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎల్ఎల్ఎమ్ కోసం అనువర్తనాల తుది తేదీ. కార్యక్రమాలు జనవరి 26, 2019 ఫిబ్రవరి 10, 2019, మార్చి 2019 లో న భారతదేశం అంతటా 30 కేంద్రాల్లో ఇంటర్వ్యూలు. యూనివర్శిటీ, ఇండిపెండెంట్ స్టడీ ఎంపిక ద్వారా మీ స్వంత కోర్సును రూపొందించడానికి 100 మండల / థీమ్-ఆధారిత ఎన్నికలను మరియు వశ్యతను అందించే కోర్ కోర్సులు పాఠ్య ప్రణాళికతో ఒక ఏకైక అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. విశ్వవిద్యాలయం పూర్తి మరియు స్కాలర్షిప్ల ద్వారా అర్హమైన విద్యార్థులకు విస్తృతమైన ఆర్థిక సహాయం అందిస్తుంది. ఉద్యోగ నిపుణులు 3 + సంవత్సరాల అనుభవంతో 50% ట్యూషన్ ఫీజు మినహాయింపుతో అందజేస్తారు. ఎస్సి గిరిధర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అజీమ్ ప్రేమ్జీ యూనివర్సిటీ ఇలా చెప్పింది, భారతదేశంలో విద్య మరియు అభివృద్ధి రంగాలలో మంచిగా తయారుచేసిన మరియు కృషి చేసిన గ్రాడ్యుయేట్లకు గొప్ప అవసరం ఉంది, ఇది సమస్యల స్థాయి మరియు సంక్లిష్టత మరియు ఈ ప్రాంతాల్లో పాల్గొనండి. అద్భుతమైన క్యాంపస్ ప్లేస్మెంట్, 90 సంస్థలకు సమీపంలో ప్రతి సంవత్సరం ప్రాంగణాన్ని సందర్శించండి. అంకితమైన క్యాంపస్ ప్లేస్మెంట్ సెల్ ఈ కెరీర్ అవకాశాలకు దోహదపడుతుంది. మా పట్టభద్రులలో కొంతమంది సామాజిక వ్యవస్థాపక అవకాశాలను కూడా అనుసరిస్తున్నారు.


రంగసాయి ఆధ్వర్యంలో
రిజిస్ట్రేషన్ నెం. 625/2010 నాటక సంఘం
సురభి నాటకోత్సవాలు
2019 జనవరి 7, 8, 9, 10 తేదీలలో సా॥ 6 గం॥లకు
వేదిక : కళాభారతి ఎ.సి. ఆడిటోరియం, మద్దిలపాలెం, విశాఖ.
శ్రీ సాయి సంతోష్ నాట్యమండలి (సురభి) వారిచే
జనవరి 7వ తేది శ్రీనివాస పద్మావతి కళ్యాణం (కలియుగ వైకుంఠం)
జనవరి 8వ తేది జై పాతాళభైరవి
జనవరి 9వ తేది మాయాబజార్
జనవరి 10వ తేది శ్రీకృష్ణలీలలు
డోనర్ పాస్ 100/-లు, 200/-లు
(ప్రవేశం ఒక్కరికి ఒక్క పాసు మాత్రమే)
అత్యాధునిక యానిమేషన్స్‌కి దీటుగా మానవ మేధస్సుకు ఆశ్చర్యం కలిగించే అద్భుతాలు సురభి నాటకాలు.

బాదంగీర్ సాయి
వ్యవస్థాపక అధ్యక్షులు, రంగసాయి
9440 458 458


# పి.బోనంగిలో జన్మభూమి మావూరు

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు

పరవాడ: పరవాడ మండలము కలపాక, పి.బోనంగిలో శనివారము జన్మభూమి మావూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్దానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి హాజరైన్నారు. అనంతరము అయన మాట్లడుతూ గ్రామాలు అబివృద్ధి టిడిపితోనే సాద్యపడుతుందని అన్నారు. అనంతరము లబ్దిదార్లు అందరికీ పెన్సన్లు, రేషన్ కార్డులు ఎమ్మెల్యే చేతులు మీదగా పంపీణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ విజయ్ ప్రసాద్ ,తహశీల్దార్ కె.వి.వి.శివ, ఎమ్‌పిడిఒ కరుణాకుమారి, ఎమ్ ఇ ఒ సునీత, ఇఒఅర్ డి హేమసుందర్ , గొర్లివానిపాలెం ఎంపిటిసి సభ్యులు గోర్లి శ్రీనువాసురావు, ఇందల కోండలరావు, రాయవరపు దేముడు, వివిద శాఖల అదికారులు తథితర్లు పోల్గోన్నారు. పరవాడ మండలము రావాడలో నేడు జరగబోయే ముగ్గుల పోటీల్లో బాగంగా ముగ్గులు పోటులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శీ వియ్యపుచిన్నా తథితర్లుపోల్గోన్నారు.

# పంత్ మరో గిల్‌క్రిస్ట్ : పాంటింగ్

సిడ్నీ: ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో శతకంతో అదరగొట్టిన టీమిండియా వికెట్ కీపర్ రిషబ్‌పంత్‌పై ప్రశంసల జల్లు కురుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రిషబ్ ఆట తీరుపై ఆసీస్ మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ కూడా స్పందించారు. పంత్‌ను ఆస్ట్రేలియా ఆటగాడు గిల్‌క్రిస్ట్‌తో పోల్చాడు.

# విజయభాను

## సంపాదకీయం

## రగులుతున్న 'శబరిమల'

కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయమై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా ఇంకా వివాదం రగులుతూనే ఉండటం విచారకరం. ఆలయంలోకి 10-50 ఏండ్ల మధ్య వయసు గల మహిళలపై ఉన్న నిషేధాన్ని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి మూడు నెలలు దాటింది. అయినా వివాదం ఇంకా సాగుతూనే ఉన్నది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఆలయంలోకి ప్రవేశించడానికి మహిళలు అనేకసార్లు ప్రయత్నించారు. కానీ కొందరు భక్తుల ఆగ్రహం వల్ల పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చడం ఇష్టం లేక వెనుదిరుగవలసి వచ్చిం ది. ఎట్టేకేలకు కేరళ ప్రభుత్వ సహకారంతో ఇద్దరు మహిళలు ఆలయంలోకి ప్రవేశించగలిగారు. అదీ పోలీసుల రక్షణలో, గుట్టుచప్పుడు కాకుండా, ప్రధాన ద్వారం ద్వారా కాకుండా పక్క తోవ నుంచి పంపించారు. మహిళలు ప్రవేశించిన నేపథ్యంలో ప్రధాన పూజారి ఆధ్వర్యంలో ఆలయాన్ని గంటన్నర పాటు మూసివేసి సంప్రోక్షణ జరిపారు. శుద్ధి కార్యక్రమం తర్వాత యథావిధిగా ఆలయంలోకి భక్తులను అనుమతించారు. మరోవైపు ఆలయంలోకి మహిళలు ప్రవేశించారనే వార్త బయటకు రావడంతో కేరళ అంతటా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం నాడు అల్లరిమూకలు రాళ్ళు, నాటు బాంబులు విసురుతూ విధ్వంసానికి దిగాయి. దాదాపు 30 మంది పోలీసులు గాయపడ్డారు. వందలాది మంది అరెస్టయ్యారు. కొన్నిచోట్ల వామపక్ష, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు సాగాయి. రాష్ట్రంలోని పలుచోట్ల హింసాయుత ఘటనలు సాగాయి. ఈ ఉద్రిక్తతలను రాజకీయపక్షాలు ఇంకా రెచ్చగొడుతూనే ఉన్నాయి తప్ప బాధ్యతాయుతంగా పరిష్కారం కోసం ప్రయత్నించడం లేదు. ఢిల్లీలోని రాజకీయపక్షాల నాయకులు నిజాయితీతో చర్చించుకొని శబరిమల ఆలయ సమస్యను పరిష్కరించడం కష్టమేమీ కాదు. పైగా ఇప్పుడు పార్లమెంట్ సమావేశాలు కూడా సాగుతున్నాయి. ఒకవైపు కేరళ ఉద్రిక్తంగా అట్టుడుకుతూ ఉంటే, రాజకీయపక్షాల నాయకులు తమకేవిధంగా లబ్ధి జరుగుతుందా అని మాత్రమే ఆలోచిస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కలలు కంటున్నది. కానీ ఈ తీవ్ర సమస్యను పరిష్కరించాలనే బాధ్యతను మాత్రం ఏ పార్టీ మీదేసుకోవడం లేదు. కేరళలో కాలుమోపాలని ఎంతోకాలంగా ప్రయత్నిస్తున్న బీజేపీకి శబరిమల వివాదం దొరికింది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నాటి నుంచి మహిళల ప్రవేశానికి వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్నది. బుధవారం నాడు ఇద్దరు మహిళలు ఆలయ ప్రవేశం చేసినట్టు తెలువగానే, రాష్ట్ర మంతటా ఆందోళనలు చేపట్టింది బీజేపీ కార్యకర్తలే. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈ వివాదాన్ని మరింత ముదరగొట్టాలనే ప్రయత్నం సాగుతున్నది. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. కానీ రాష్ట్రంలో భిన్న వర్గాల వారిని ఒప్పించి పాలించడం ద్వారా తమ సమర్థతను చాటుకోవచ్చు. కానీ బీజేపీ ఏ విధంగానైతే ఒక వర్గాన్ని ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నదో, అదేవిధంగా భిన్న మతాలు, కులాలున్న కేరళలో పనిలోపనిగా తమ రాజకీయ పునాది కాపాడుకోవాలనే ఉద్దేశం సీపీఎంలో కనిపిస్తున్నది. కేరళలో ప్రతిపక్ష కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరి మరీ విచిత్రంగా ఉన్నది. సుప్రీం కోర్టు తీర్పు రాగానే కాంగ్రెస్ నాయకత్వం మద్దతు ప్రకటించింది. కానీ కేరళలో మాత్రం శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తున్నది. బీజేపీతో పాటు కేరళలో బ్లాక్‌డే జరిపిన ఘనత కాంగ్రెస్‌ది. బ్లాక్ డే సందర్భంగా గురువారం నాడు కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు నల్ల పట్టీలు కట్టుకోబోతే, సోనియాగాంధీ వారించారట. ఢిల్లీలో మహిళల సమానత్వం గురించి మాట్లాడటం, కేరళలో మాత్రం మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకించడం ఆ పార్టీ విధానం. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై నిషేధం ఎంతో కాలంగా సంప్రదాయంగా కొనసాగుతున్నది. సాధారణ పరిస్థితుల్లోనైతే మతాచారాల వ్యవహారాల్లో ప్రభుత్వం, న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడాన్ని వ్యతిరేకించవలసిందే. ప్రజలు ఏ మతం వారైనా వారి విశ్వాసాలను గౌరవించవలసిందే. కానీ సుప్రీంకోర్టు ముందుకువచ్చిన సమస్య మహిళలపై వివక్షకు సంబంధించినది. కోర్టు దీన్ని సమానత్వ భావన ప్రాతిపదికగా పరిశీలించింది. మహిళల శారీరక అంశాల ప్రాతిపదికగా పూజించే హక్కును తృణీకరించ కూడదని న్యాయ స్థానం గతేడాది సెప్టెంబర్ 28న స్పష్టంచేసింది. మహిళల ప్రవేశాన్ని నిరాకరించడం వారిని కించపరుచడమేనని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. మతం ముసుగులో మత స్వాతంత్ర్యాన్ని అడ్డుకునే పితృస్వామిక ధోరణిని న్యాయస్థానం ఖండించింది. ఈ తీర్పు మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంగా కొందరు భావిస్తున్న మాట నిజం.

# పేదల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తెలుగుదేశం ప్రధాన లక్ష్యం

**పేదల ఇళ్ల నిర్మాణానికి త్వరలో జివిఎంసి మిగులు భూములు**

**పేదల అభివృద్ధికి ప్రణాళికలు చేయడమే లక్ష్యం .. జన్మభూమి - మా వూరులో జేసీ సృజన**



విశాఖపట్నంః పేదల ఇళ్ల కోసం త్వరలోనే జివిఎంసీ భూములు అందజేస్తామని, ఆరో విడత జన్మభూమిలో జాయింట్ కలెక్టర్ సృజన వెల్లడించారు. శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పేదలకు సొంత గూడు అందించడం కోసమే ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పాతనగరం పరిస్థితి నేడు ఎంతో అభివృద్ధి దిశగా పయనిస్తూ కొత్త కాంతులీనుతోందని అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. అంగటిదిబ్బ, వెంకటేశ్వరమెట్ట తదితర ప్రాంతాలను గత నాలుగేళ్ల నుంచి అభివృద్ధి చేస్తూ ఇప్పటికి అభివృద్ధి బాట పట్టించామన్నారు. అనంతరం 14మంది గర్భిణీలకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న కానుకలు అందజేశారు. పొదుపు చెక్కులు, ప్రజలందరికీ భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుధీర్ కుమార్, పీడీ శ్రీనివాస్, జెడ్‌సి చిట్టిబాబు, మాజీ కార్పొరేటర్, వానపల్లి రవికుమార్ (27వ వార్డు), 27వ వార్డు అధ్యక్షుడు బాపూ ఆనంద్, 28వ వార్డు అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ, డాక్టర్ విల్లూరి చక్రవర్తి, రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

# 7నుంచి నాలుగు రోజుల పాటు సురభి నాటకోత్సవాలు

**రంగసాయి నాటక వ్యవస్థాపక అధ్యక్షుడు బాదంగీర్ సాయి**




విశాఖపట్నంః శతాబ్దాల చరిత్ర కలిగిన సురభి నాటక సంస్థ రాష్ట్రంలోనే కాక పలు చోట్ల విజయవంతమైన ప్రదర్శనలు నిర్వహించడం విశాఖ వాసులకు చిరపరిచితమైనదే. ప్రతీ సంవత్సరం ఏదో ఒక పేరుతో విశాఖలో నాటకోత్సవాలు నిర్వహించడం విశాఖ వాసుల కళాభిరుచికి నిదర్శనమని రంగసాయి నాటక వ్యవస్థాపక అధ్యక్షుడు బాదంగీర్ సాయి అన్నారు. శనివారం విజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7 నుండి నాలుగు రోజుల పాటు సురభి నాటకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2006లో నెల రోజుల పాటు ఈ రంగస్థల నాటకాలు ప్రదర్శించడం జరిగిందన్నారు.

ఈ ఉత్సవాలను 2007, 2008, 2009, 2016లో కూడా నిర్వహిస్తున్నట్లు ఒక రికార్డుగా భావించాలన్నారు. ఈ నాటకోత్సవంలో సుమారు 50 మంది కళాకారులుపైగా పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. 4 రోజులకు డోనర్ పాస్‌గా 1,000 రూపాయలుగా నిర్ణయించినట్టు తెలిపారు. ఈ పాసులు దొరికే స్థలం కళాభారతి, హోటల్ దసపల్లా ఇన్‌గేట్ పక్కన సాయి బాదంగీర్ నందు లభిస్తాయన్నారు.

మరిన్ని వివరాలకు 9440458458 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఈ సమావేశంలో సముద్రం వెంకటేష్, నాగబోయిన నాగేశ్వరరావు, ఆర్టిస్ట్ అడ్డా వినోద్, బిసిసి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆ మహిళా ఐఏఎస్ నివాసంలో సోదాలు

లఖ్‌నవూ: తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారి చంద్రకళ నివాసంలో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు రావడంతో ఈ తనిఖీలు జరుపుతున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని చంద్రకళ నివాసం సహా 12 చోట్ల అధికారులు ఏకకాలంలో ఈ సోదాలు చేపట్టారు. హమీర్‌పూర్‌లోని బీఎస్పీ నేత సత్యదేవ్ దీక్షిత్, ఎస్పీ ఎమ్మెల్సీ రమేశ్ మిశ్రా ఇళ్లలోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. వీటిపై మరింత వివరాలు తెలియాల్సి ఉంది.

చంద్రకళ స్వస్థలం తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా. యూపీ కేడర్ నుంచి 2008 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా



ఎంపికయ్యారు. హమీర్‌పుర్, మధుర, బులంద్‌శహర్ జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేశారు. అవినీతికి పాల్పడిన అధికారులను నడిరోడ్డుపై నిలదీసి ఆమె సోషల్‌మీడియాలో పాపులర్ అయ్యారు.

## కవి సమయం

### 'విజయ రహస్యం'

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

...కవితా రచన
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : పుష్య శు॥పాడ్యమి పూర్తి; పూర్వాషాడ సా.5.08; రా.వ.1.54ల 3.39.

ఆదివారం 06 -01 -2019

**మేషం :** దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**వృషభం :** విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికా కులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

**మిథునం :** వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి.

**కర్కాటకం :** మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెల కొంటుంది.

**సింహం :** విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొంద గలుగు తారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య :** స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల :** కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంత మవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి.

**వృశ్చికం :** ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు :** కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం :** ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం.ప్రముఖులను కలుసు కుంటారు.

**కుంభం :** స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవు తాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్య లెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం :** బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై

# హిందువుల పుణ్యస్థలి బాలి

## సంకీర్తన



అత్యధిక ముస్లిం జనాభా వున్న ఇండోనేషియాలోని బహు చక్కని దీవి బాలీ. బాలీలో అత్యధిక భాగం హిందువులే ఉన్నారు. దీన్ని దేవతల నివాసంగా పిలుస్తారు. అంత ప్రశాంతంగా, మనోహరంగా ఉంటుంది. 2.5 మిలియన్ల జనాభాలో 90శాతం హిందువులే ఉన్నారు. తమను ప్రశాంతంగా ఉండేట్టు చేయమని, ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరుతూ ప్రతీ ఇంటా పూజలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఆ మంత్రోచ్ఛారణ అంతటా వినవస్తూంటుంది. ప్రతీ దేవాలయంలోనూ సాయింత్రాలు పూజలు, మంత్రాల పఠనంతో ఆధ్యాత్మిక వాతావరణం కట్టేస్తుంటుంది. పలు దేశాల నుంచీ ఎందరో పర్యాటకులు వస్తూ పోతున్నప్పటికీ ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలకు మాత్రం ఎలాంటి ఆపదా కలగలేదు. ఇక్కడి ప్రధాన మతం ఆగమ హిందూ ధర్మం. 11వ శతాబ్దంలో సుమత్రా, జావాల్లో హిందూ ప్రచారం బాగా జరగడంతో బాలీలో ఆగమ హిందూ ధర్మం ఏర్పడింది. భారతదేశం నుంచీ వచ్చిన మతమే అయినప్పటికీ బాలీలో హిందు, బౌద్ధ, జావా మతాలు ఆచారంలో ఉన్నాయి. 15వ శతాబ్దంలో జావాకు ఇస్లాం రావడంతో అక్కడి కళాకారులు, సంగీతకారులు అనేకమంది బాలీకి పారిపోయారంటారు.

**సృజన సంపన్నులు:**

బాలీ ప్రజలు ఎంతో సృజన సంపన్నులు. సంప్రదాయసిద్ధమైన శక్తి సామర్థ్యాలు ఎక్కువగా మతపరమైన కార్యకలాపాలకే వినియోగిస్తారు. రామాయణం, భారతం పట్ల అపార భక్తి శ్రద్ధలున్నాయి.వాటిలోని కథలతో ఇక్కడి ప్రజలు స్ఫూర్తి పొందుతున్నారు. ప్రతీ పండుగ, సందర్భం ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా, కళాత్మకంగా చేసుకోవడం వారి ప్రత్యేకత. ప్రతీ పనిలోను, ప్రతీ అంశంలోనూ సౌందర్యం తొణికిసలాడుతుంది. వారిది కళా దృష్టి కావడమే అందుకు కారణం.

**అందమైన పల్లె కూటా:**

బాలీలోని దిన్‌పాసార్, సింగరాజా పట్టణాలు ఎంతో బావుంటాయి. టూరిస్టులును అమితంగా ఆకట్టుకుంటున్న కూటా బాలీ విమానాశ్రయానికి సమీపంలోనే ఉంది. ఇదో కుగ్రామం. ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.1970ల నుంచీ పర్యాటకుల రాక ఎక్కువయింది. విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ తన 'సాగరిక' అనే కవిత 80ఏళ్ల క్రితం ఇక్కడ పర్యటనికి వచ్చినపుడు రాశారు. "విదేశీయునిగా నేను మొదటగా ఇక్కడికి వచ్చినపుడు ఆరాతి తీరంలో నువ్వు కూర్చుని వున్నావు. నన్ను ఆహ్వానించావు. మనం ఇద్దరం పువ్వుల్ని సేకరించాం. నేను మరోసారి వచ్చినపుడు నువ్వు వాణిజ్య రాకుమారుడివి. మళ్లీ నన్ను ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించావు. దేవతలను కలిసి ప్రార్థించాం. నా ఆస్తులు తరగిపోయాయి. ఇవాళ నా వీణతో వచ్చాను.




## బాధిత కుటుంబానికి సీతారాం పరామర్శ

అనకాపల్లి : గడచిన ఏడాది డిసెంబర్ 31 వ తేదీ రాత్రి చోటు చేసుకున్న ప్రమాదంలో భాగంగా ఏలేరు కాలువలో పడి మ ృతి చెందిన తుమ్మపాల గ్రామానికి చెందిన స్వర్గీయ శివాలు నాయుడు కుటుంబాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం శనివారం పరామర్శించారు. శోఖసంద్రంలో మునిగి పోయిన అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుతం ఆ కుటుంబం పూరిపాకలో నివసిస్తున్న తరుణంలో పక్కా గ ృహం నిర్మించి ఇస్తామని ఆయన చెప్పారు. అంతేకాకుండా ప్రతి నెలా బస్తా బియ్యంతో పాటు వెయ్యి రూపాయలు నగదు కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని తుమ్మపాలలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో శనివారం గడప గడపకు జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సిఐటుయు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



భీమునిపట్నం : కార్మిక ఉద్యోగ హక్కులను రక్షించాలని ఈ నెల 8,9 తేదిలలో జరుగు సమ్మెను జయప్రదం చెయాలని భీమిలి డివిజన్ సి.ఐ టి.యు ఆధ్వర్యంలో శనివారం తగరపువలస లో ఈ ర్యాలీని చిట్టివలస సి.ఐ.టి.యు కార్యాలయం వద్ద సి.ఐ టి.యు.జిల్లా నాయకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ భీమిలి, ఆనందపురం ,పద్మనాభం మూడు మండలాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక పోరాటాలను మరింత ఉధృత చేయాలన్నారు.ఇందు లో సి.ఐ.టి.యు నాయుకులు ద్రాక్షయని, డివిజన్ సి.ఐ.టి.యు.అధ్యక్షులు ఎస్ అప్పలనాయుడు, ఉపా ధ్యక్షులు రవ్వ.నరసింగరావు, కె.నాగరాణి, ఇంటి రాంబాబు కార్మిక నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్







విశాఖపట్నం : గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మరో అడుగు ముందుకేయబోతుంది. మార్కెట్లో జీసీసీ ఉత్పత్తులకు వున్న గిరాకీని బట్టి సరికొత్త ఉత్పత్తులకు శ్రీకారం చుడుతోంది. అటవీ ఫలసాయం, వనమూలికలకు ప్రాసెసింగ్ చేసి నూతన ఉత్పత్తులను మార్కెట్లెకి దించుతోంది. జీసీసీ తయారుచేసిన సన్నారీ, బిల్వా షర్బత్‌లకు మార్కెట్లో మంచి ఆదరణ లభించడంతో మార్కెట్లో ఈ ఉత్పత్తుల అమ్మకాల జోరు పెంచేందుకు కొత్త పద్ధతుల్లో మార్కెట్లో పరిచయం చేయనుంది. గిరిజనులు సేకరిస్తున్న వన మూలికల నుండి తయారుచేసిన సన్నారీ షర్బత్ బాటిల్స్ రూపంలో దించిన జీసీసీ ఇప్పుడు టెట్రాప్యాకెట్ రూపంలో తీసుకురానుంది. బాటిళ్ళలో విక్రయిస్తున్న సన్నారీ, బిల్వా షర్బత్‌లకు ఆదరణ లభించడంతో తొలుత 200 మి.లీ పరిణామం కలిగిన సన్నారీ షర్బత్‌ను టెట్రాప్యాకెట్ రూపంలో తీసుకువచ్చి వినియోగదారులకు రూ.20లకు అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. వేసవిలో ఔషధ గుణం కలిగిన షర్బత్‌లకు డిమాండ్ పెరుగుతుందని జీసీసీ భావిస్తుంది. త్రిఫల పౌడర్, త్రిఫల షర్బత్ రూపంలో మార్కెట్లోకి దించబోతుంది. 750 మి.లీ పరిణామం కలిగిన త్రిఫల షర్బత్‌లను విక్రయించనుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి పలు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూసే త్రిఫల షర్మత్‌కు మంచి గిరాకీ లభిస్తోందన్న ఆశాభావాన్ని జీసీసీ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. సన్నారీ, బిల్వా షర్బత్‌కు సోడా మిషన్ కూడా అందుబాటులోకి రానుంది. సన్నారీ టెట్రా షర్బత్‌లకు లభించే ఆదరణ బట్టి బిల్వా షర్బత్ చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు తాగడానికి అనువుగా వుంటుందనానరు. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. వీటితో పాటు చింతపండు, అరకుకాఫీపొడర్లు,పసుపు, సబ్బులులభించును.

# రైతు రథంలో ఇంటింటికీ తాజా కూరగాయలు



రైతు రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

సబ్బవరం : మండల కేంద్రంలో వున్న స్థానిక జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అమృత ఫల రైతు ఉత్పత్తిదారుల సంఘంనకు ఉత్పత్తి రవాణా కొరకు రైతన్న రథం శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని రైతన్న రథం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృతఫల రైతులు పండించే తాజా కూరగాయలు పొలం నుండి నేరుగా ఇంటింటికి అందిస్తామని అన్నారు. జాగృతిసంస్థ ద్వారా సబ్బవరం మండలంలో 700మంది రైతులతో అమృతఫల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన జాగృతి సంస్థ మేనేజర్ కె.రామకృష్ణను అభినందించారు. అనంతరం రైతు సభ్యులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు కేంద్రంను ప్రారంభిం చారు.

ఈ సందర్భంగా మేనేజర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ రైతు సంఘం ద్వారా అందించే సేవలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జాగృతి సంస్థ కార్యాలయంలో ఒక కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి శైలజ, రాధిక, కొటాన అప్పారావు, గండి దేముడు, మిడతాడ మహలక్ష్మి నాయుడు, అమృతఫల ఛైర్మన్ వెన్నల అప్పలనాయుడు, పాల్గొన్న సభ్యులు, అమృత ఫల సభ్యులు, జాగృతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయపరిషత్‌లో సంక్రాంతి సంబరాలు





మధురవాడ : కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. సంస్థ ఛైర్మన్ రవీంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. పల్లె వాతావరణం ప్రతిబంభించే ల విద్యార్థులు రూపొందించిన కళాకృతులు తో బాటు రొంగ వల్లులు, సంక్రాంతి లక్ష్మి, జాతర తదితర అంశాలు ఆకట్టు కొన్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ రవీంద్ర మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత ముఖ్యమైనదిగ పేర్కొన్నారు ,ప్రపంచానికే ఆదర్శముగా వున్నా తెలుగు సంస్కృతిని ఉద్ధరించడానికి యువత నడుం బిగించాలని హితవు పలికారు. కార్యక్రంలో భాగంగా భోగిమంటలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయాలు ఉత్సహంగా సంక్రాంతి పాటలకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యతేజ, డైరెక్టర్ మాధవిలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అశోక్‌కు శుభాకాంక్షలు



విజయనగరం : విజయనగరం పార్లమెంటు సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజుకు మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కమిషనర్ టి.వేణుగోపాల్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం అశోక్‌గజపతిరాజు స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు పట్టణాభివృద్ధికి సంబంధించి పలు సూచనలు, సలహాలను అందించారు. అలాగే పట్టణంలో జరుగు తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సునీలాగజపతిరాజు, అదితి గజపతిరాజు, కౌన్సిలర్లు రొంగలి రామారావు, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, గేదెల ఆదిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎన్.ఎం.రాజు, పలువురు పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జన్మభూమి-మాఊరు కార్యక్రమం



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపడుతున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమం శనివారం భీమిలి డివిజన్ 18వ వార్డు మరియు 19వ వార్డులకు శ్రీ వాసవి కళ్యాణమండపంలో భీమిలి జోన్ ఏ.సి.పి. హరిబాబు అధ్యక్షతన జరిగింది. భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా. నూకరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా రాజీ పడకుండా అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారని, అన్ని రంగాల్లో కన్నా విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని అందులో భాగంగానే ఐ.ఐ..టి, నిట్ లాంటి జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం, ప్రాథమిక విద్యా నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లంతో పాటు ప్రతీ పాఠశాలలో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసారని. అలాగే మౌలిక వసతుల కల్పనతో పాటు అన్ని రంగాల్లో మన రాష్ట్ర విద్యా వ్యవస్థ భారతదేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందంటే మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని గంటా నూకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ సిబ్బంది డి.ఇ సుధాకర్, టి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమణ, భీమిలి డివిజన్ ప్రధాన కార్యదర్శి గొలగాని. నరేంద్ర కుమార్ 18,19 వ వార్డుల జన్మభూమి కమిటీ సభ్యులు మారోజు సంజీవకుమార్, గండిబోయిన పొలిరాజు, డింగి సత్య నారాయణ, కంచెర్ల. కామేష్,, వాడమొదలు. సత్యారావు, దాసరి వెంకటేష్, కాగుపాటి. శంకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, గూడుపు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజా వారు! ఆన్సర్ ప్లీజ్ : వైయస్సాఆర్ నేత బొత్స



విజయనగరం: నాలుగున్నర సంవత్సరాలుగా పార్లమెంటు సభ్యునిగా, మూడున్నర సంవత్సరాలు కేంద్రమంత్రిగా పనిచేసిన విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు చీపురుపల్లి నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని పార్లమెంటు సభ్యుడుగా గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు చెప్పడానికైనా ఒక్కసారైనా వచ్చారా అని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సీనియర్‌నాయకులు బొత్స సత్యనారాయణ ప్రజలను ప్రశ్నించారు. శనివారం చీపురుపల్లి నియోజకవర్గంలోని మెరకముడిదాం మండలం, చినబంటుపల్లి గ్రామం నుండి గర్భాం, భైరిపురం చల్లాపురం గ్రామాలలో ఆయన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్రకు సంఘీ బావంగా ఆయా గ్రామాలలో సత్తిబాబు పాదయాత్ర నిర్వహించి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సమావేశాలలో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా తెలుగు దేశం ప్రభుత్వం గాని, స్థానిక శాసనసభ్యురాలుగాని, నియోజకవర్గానిక చేసిన అభివృద్ధ ఏమీలేదని ఆయన అన్నారు. పార్లమెంటు సభ్యులు అశోక్‌గజపతిరాజు ఏనాడైనా ఈ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారా అని బొత్స సత్యనారాయణ ప్రజలను అడిగారు. అశోక్‌గజపతిరాజు ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా ప్రజలను పట్టించుకోకపోవడం ఆయన ఆపదవికి చేసిన న్యాయమేమిటని ఆయన నిలదీశారు..ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న మాజీమంత్రిని డా॥శ్రీమతి కిమిడి మృణాళిని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేదని తెలుగుదేశం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అవినీతి ఊభిలో కూరుకుపోయారని సత్తిబాబు ఆరోపించారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోరుతూ వారి సమస్యలు తెలుసుకొనుటకు సుదీర్ఘపాదయాత్ర చేస్తున్న వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని మనం ముఖ్యమంత్రిని చేద్దాం-తద్వారా వై.యస్.పాలనను తెచ్చుకుందాం మనకొద్దుఈ అవినీతి పాలన అని సత్తిబాబు ప్రజలకు వివరించారు. ఈ పాదయాత్రలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను) విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మెన్ ఎస్.వి.రమణరాజు, పార్టీనాయకులు కెవి సూర్యనారాయణరాజు, మాజీ జెడ్పీటీసి కోట్ల వెంకటరావు, మాజీ ఎంపిపిలు కోట్ల మోతీలాల్‌నాయుడు, తాడ్డి వేణు గోపాలరావు, తాడ్డి కృష్ణారావులుగార్లతో పాటు బూర్లి నరేష్ కుమార్, పప్పల కృష్ణమూర్తి, కర్రోతునాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జలందర్‌లో జరుగుతున్న 106 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ విద్యార్థులు తయారు చేసిన 55 అడుగుల ఎత్తుగల మెటల్ మాగ్నా రోబోను జౌళి శాఖ మంత్రి స్మ ృతి ఇరానీ శనివారం ప్రారంభించారు. ఈ రోబోను 25 టన్నుల స్టీల్తో తయారు చేశారు. ఎల్‌పీయూ విద్యార్థులు రెండు నెలలు కష్టపడి దీనిని తయారు చేశారు.

## ధాన్యం నిల్వలో జాగ్రత్తలు అవసరం

రోలుగుంట : ధాన్యం నింపేటప్పుడు గోనె సంచుల్లో పొరలు పొరలుగా వేపాకు వేసుకోవడం మంచిదని రోలుగుంట వ్యవసాయాధికారి విజేత సూచించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అలాగే ప్రధాన పంట మొదటి సీజన్‌కు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరికి ముందు పెసర, మినుములు లేదా నువ్వు పంటలను వేసుకోవాలని సూచించారు.

# ఈ నెల 8 ,9 తేదీలలో దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



అచ్యుతాపురం : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 8 ,9 తేదీలలో నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు .శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నుండి బ్రాండిక్స్ వరకు సిఐటియు అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు .స్థానిక సెజ్ లో బ్రాండిక్స్ ,పార్మా పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగ భద్రత ,కనీసవేతనాలు అమలుచేయాలని ,నిర్వాసితలకు ,స్థానికులకు ఉపాధి కలిపించాలని, ఆశ,మిడ్డే మీల్, అంగన్వాడీ కార్యకర్తలను ఉద్యోగులుగా గుర్తించాలిని ,ఆటో ,ముఠా ,బిల్డింగ్ కార్మికులకు పింఛన్ సౌకర్యం కలిపించాలనే జరిగే సమ్మె లో కార్మికులందరూ పాల్గొనాలన్నారు .ఈ ర్యాలీలో సిఐటియు కార్యదర్శి రొంగలి రాము ,కె సోమునాయిడు ,జి దేముడునాయుడు ,గంగరాజు ,ఆర్ దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు .

# 20వ రోజుకు చేరుకున్న పిఎసిఎస్ ఉద్యోగుల సమ్మె

యలమంచిలి రూరల్ : ప్రభుత్వ సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల నాయకులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. తమ నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయవరపు శివరామకృష్ణ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారు.

**IN THE HONOURABLE COURT OF THE JUDGE, FAMILY COURT AT VISAKHAPATNAM.**
**F.C.O.P 672/2018**

**Between :**
**Smt.Madanala (Kalla) Divya ...Petitioner**
**And:**
**Madanala Rajesh Kumar ...Respondent**

**NOTICE BY WAY OF PUBLICATION**

**To,**
**Respondent :**
**Madanala Rajesh Kumar, Son of Yogeswara Rao D.No.5-7-271, Metta Veedhi, Baruva Village, Sompeta Mandal, Srikakulam District.**

Please take notice that the above FCOP. 672/2018 filed by the petitioner and the same stands posted to **30-01-2019** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an Advocate on the above mentioned date at about **10.30 A.M.** failing which the matter will be decided in your absence.

(By order of the Court)

Visakhapatnam,
Date : 5-1-19

**A.SRINIVAS**
**Advocate,**
**Visakhapatnam**
**Cell No: 9059058313**

**Before the Honourable President District Consumer Forum-II at Visakhapatnam.**
**EA 53/2018 in CC 234/2016**

**Between :**
**K.Uma Manjula ...Decree Holder**
**And**
**M/s Sree Siddeswari Constructions VSP and others ...Judgement Debetors**

**Notice to the Judgement Debtors**

(1) M/s Sree Siddeswari Constructions & Developers, Repregented by its Managing Partner Budari Lakshmana Rao, S/o.late Appala Swamy, Hindu, aged 36 years, Corporate office at Rajula talavalasa, Bheemunipatnam Mandal, Visakhapatnam District and office at Near Krishna College, HB Colony road, near Appollo Pharmacy Medical Shop, Maddilapalem, residing at D.no.4-44-3/A, Gandhi Center, Pedawaltair, Visakhapatnam.
(2) M/s.Sree Siddeswari Constructions and Developers, Rep by its Managing Partner,M.V.Surya Rao, office at Rajula talavalasa, Bheemunipatnam Mandal, Visakhapatnam District.
(3) M/s Sree Siddeswari Constructions and Developers, Rep by its General Manager (Sales), office at Near Krishna College, HB Colony Road, Near Appollo Pharmacy Medical Shop, Maddilapalem, Visakhapatnam.

Please take notice that all of you should appear on **08-01-2019** at Before the Honourable District Consumer Forum-II at Visakhapatnam at about **10.30 AM (Morning)** By in person or through your Advocate or otherwise the matter will be decide as per law.

Visakhapatnam.

**CH.PAPA RAO**
**Advocate**
**Cell No: 9246670906**

# రోడ్డు విస్తరణ కలగానే మిగిలింది



అరకు: అరకులోయ పర్యాటక ప్రాంతం కావడం నిత్యం వాహనాలతో రద్దీగా ఉండటం ఏదో చోట రోడ్డు ప్రమాదం జరుగుతుండడంతో పర్యాటకులు స్తానీకులు ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని బిక్కు బిక్కు మని వాహనాలలో ప్రయణం చెయ్యల్సిన పరిస్తితులు అయితే ఆనాటి ప్రభుత్వం నేటి ప్రభుత్వం అరకులోయ రోడ్డు విస్తరణ చేస్తాం అరకులోయ టౌన్ షిప్‌లో కూడ రోడ్డు విస్తరణ చేస్తం అన్న ప్రభుత్వ మాట కలగ మిగలడంతో ఎప్పుడెప్పుడు రోడ్డు విస్తరణ చేస్తారో అని పర్యాటకులు, స్థానికులు ఎదురు చూస్తున్నారు.

# ఉచిత కంటీ వైద్య శిబిరానికి విశేష స్పందన



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక పంచాయతీ ఆవరణలో వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన ఫౌండేషన్ అధ్యక్షులు వరుపుల.రాజా ముందుగా డా.బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ అంబేద్కర్ చిరస్మరణీయుడని, ఆయన సేవలు సమాజహిత మని కొనియాడారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంబించారు. సర్వేంద్రియానాం నయనం ప్రదానం అనగా అన్ని అవయవాలలోను నయ నం ఎంతో ప్రాముఖ్యత చెందినది కావున ప్రతీ ఒక్కరూ ఈ వైద్య శిబిరమును వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరములో గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకొన్నారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాజమహేంద్రవరంకు చెందిన గౌతమి నేత్రాలయ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి, ఆపరేషన్ అవసరమైన వారిని గౌతమి నేత్రాలయానికి తీసుకొని వెళ్లారు.

ఈ కార్యక్రమంలో అన్నవరం టౌన్ టీడీపీ అధ్యక్షుడు వీర్ల.సూరి బాబు, మండల ప్రెసిడెంట్ బద్ది.రామారావు, వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్యనారాయణ, నర్వత. సురేష్, రాజాల.చిట్టిబాబు, పలివెల.సతీష్, మడ్డు. వీరబాబు, అన్నవరం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ యానాపల్లి చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

# 10న ఛలో విజయవాడ



యలమంచిలి: గత 20 రోజుల నుంచి నిరాహార దీక్షలు చేస్తున్న సహకార సంఘ ఉద్యోగులు ప్రభుత్వానికి తమ గోడు వినిపించుకునేందుకు 10వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ టి. సన్యాసిరావు తెలిపారు. యల మంచిలి జిల్లా కోపరేటివ్ బ్యాంకు వద్ద బ్రాంచి పరిధిలో ఉన్న సహకార సంఘాల ఉద్యోగులంతా తమ సమస్యలను పరిష్కరించాలని గత 20 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. స్పందన లేకపోవడంతో పదవ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోతే ఈ నెల 17వ తేదీన నుంచి సమ్మె మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె. కోటేశ్వరరావు, ఎం. పంచముఖి, శివరామకృష్ణ, ఎం. అప్పారావు, సీహెచ్. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

### దేశవ్యాప్తంగా ఈ నెల 8, 9 తేదిలలో జరుగు

# సార్వత్రిక సమ్మెను జయప్రధం చేయ్యండి - ఏఐటీయుసి



యలమంచిలి : దేశవ్యాప్తింగా కార్మికలు సార్వత్రిక సమ్మెను జయప్రథం చేయ్యలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్మికలు కలిసి సమ్మె పోస్టర్‌ను విడుదలచేసిన సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ దేశంలో జాతీయ కార్మిక సంఘాల అన్ని సంయుక్తంగా ఈ నెల 8, 9వ తేదిలలో దేశవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట కార్మికలుకు కనీసవేతనం 18,000 ఇవ్వాలని వార్కి పర్మినెంట్ చేయ్యాలని పర్మినెంట్ ఉద్యోగులు హాకులు సాధినకై సమ్మె పిలుపు నిచ్చాయని ఈ సమ్మెలో అందరు పాల్గొని పబ్లికిరంగాన్ని మరియ కార్మిక హాకులు సాధినకు కోరకు చేసె పోరాటంలో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యునియన్ నాయకులు సిహెచ్. వెంకటరమణ, వై. నూకరాజు, డి. అధిమూర్తి, జి. రమణ, ఈ. చంధ్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## -ఎస్ఐ సుభాకర్

కాట్రేనికోన: కాట్రేనికోన మండలంలో కోడి పందాలు గుండాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ఎస్ఐ సుభాకర్ తెలిపారు. సంక్రాంతి పేరుతో కోడిపందాలు గ్రామాల్లో నిర్వహిస్తే తమకు తెలియజేయాలని ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే వైసీపి ధ్యేయం

## -నడుంపల్లి సూరిబాబు

కాట్రేనికొన : ప్రజల సమస్యల పరిష్కారమే వైయస్సార్ కాంగ్రెసు పార్టీధ్యేయమని కాట్రేనికొన మండలం వైఎస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు నడింపల్లి సూరిబాబు పేర్కొన్నారు.టీడీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు నాయకులు కృషిచేయాలన్నారు. మమ్మిడివరం కోఆర్టినేటర్. పొన్నాడ సతీష్ కుమార్ సారధ్యంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారని సూరిబాబు తెలిపారు. వైసిపి అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా, పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ ఒక సంవత్సరం పైగా ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని అందరికి భరోసా కల్పిస్తున్నారని వైఎస్ ఆర్ సీపీ సీనియర్ నాయకుడు నడింపల్లి సూరిబాబు తెలిపారు. కాట్రేనికొన మండలంలో చెయ్యేరు అగ్రహారంలో సూరిబాబు మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్ర ఈ నెల 9న ఇచ్ఛాపురంలో ముగియనున్న సందర్భంగా, జగన్‌కు సంఘీభావం తెలుపుతూ చెయ్యేరు గ్రామ పంచాయితీలో నిర్వహించుచున్న ర్యాలీకి తప్పక హాజరవ్వాలని తెలిపారు.

# సారా కేసులో పిడి యాక్టు నమోదుచేయండి

పెద్దాపురం: సారా కేసులలో తరుచుగా వస్తున్న ముద్దాయిలపై పిడి యాక్టు నమోదు చెయ్యాలని జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఎం. జయరాజ్ పెద్దాపురంలోగల జగ్గంపేట, రంగంపేట, గండేపల్లి, పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్లలో పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతికి సారా తయారి అధికంగా ఉంటుందని, ఇప్పటికే సార కేసుల్లో ఎక్కెవ సార్లు పట్టుబడ్డవారిపై పి.డి. యాక్టుని నమోదుచెయ్యాలని సిఐని ఆదేశించారు. గత ఏడాది స్టేషన్ పరిధిలో కేసుల నమోదుపై సిబ్బందిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సి.ఐ. నాగభూషణం, ఎస్ఐలు కృష్ణప్రసాద్, సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాపురంలో స్వామి వివేకానంద జయంతి

పెద్దాపురం: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీన మండలంలోగల జి.రాగంపేటలో పరిపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో మధ్యాహ్నం 3 గంటల నుండి నిర్వహించు ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. విజేతలకు 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి రోజున బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు.

# ఆనందమిళన్ సంకీర్తన జ్ఞానయజ్ఞం

విశాఖపట్నం: దువ్వాడ రాజీవ్‌నగర్‌లో గల శ్రీ కుసుమహరనాథ ఆశ్రమంలో కమిటీ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం ఆనందమిళన్ సంకీర్తన జ్ఞానయజ్ఞం నిర్వహించుచున్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రవచనం చేయుదురు. తదుపరి నారాయణ సేవ. కావున భక్తమహాశయులు పై కార్యక్రమానికి విచ్చేసి రాధాకృష్ణ అభిన్నస్వరూపులు శ్రీ కుసుమ హరనాథులను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించమని కమిటీ వారు కోరుతున్నారు.

### 8,9న జరిగే కార్మిక సమ్మెను

# జయప్రదం చేయండి :కార్మిక సంఘాలు



పాడేరు: ఈ నెల 8,9వ తేదీల్లో దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని , కోరుతూ శనివారం పాడేరు పట్టణంలో అసంఘటిత కార్మికులంతా బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘ నాయకులు అప్పలనర్స, సుందర్‌రావు, నాగరాజు, బుజ్జి, శంకర్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులంతా కలిసి సమ్మె విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన జ్వాలలు తెలపాలన్నారు. ఆ తేదీల్లో కార్మికులంతా ఎటువంటి శ్రమపనులు చేయకుండా సమ్మెను లక్ష్యంగా ఉండాలని కోరారు.

# 11వ తేదీన సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు ది. 11-1-2019 తేదీన ఉదయం 7-30 ని.లకు తెరచుటకు సదరు సొమ్ము బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయడమైనది.

# సిఆర్‌సి ఆధ్వర్యంలో సంక్రాంతి కబడ్డి పోటీలు

రావులపాలెం: సామాజిక సేవలోనే అత్యున్న స్థానాన్ని సంపాదించుకున్న సిఆర్‌సి తమ సేవల్లో భాగంగా ప్రతి సంవత్సరం సిఆర్‌సి ఆధ్వర్యంలో కబడ్డి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌సి అధ్యక్ష, కార్యదర్శులు మల్లిడి కనికిరెడ్డి, కర్రి అశోక్‌రెడ్డిలుతెలిపారు. స్థానిక సిఆర్‌సి వద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పోటీలలో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడలకు సిఆర్‌సి క్రీడా విభాగం ప్రోత్సహిస్తుందని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సిఆర్‌సి ఆధ్వర్యంలో స్థానిక జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో కోనసీమ కబడ్డి పోటీలు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌సి స్పోర్ట్స్



కమిటీ డైరెక్టర్ ఎన్. రాఘవరెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో తూర్పు, పశ్చిమ, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, విశాఖ జిల్లాలు మహిళా విభాగంలో సౌత్ ఇండియా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, పుదుచ్చేరి వంటి రాష్ట్రాలనుండి కబడ్డి జట్లు పాల్గొంటున్నాయని సెక్రటరి అశోక్‌రెడ్డి తెలిపారు. గెలుపొందిన విజేతలకు ప్రైజ్ మనీ, మెమెంటోలు అందజేస్తామని తెలిపారు.

# 21 వరోజుకు చేరిన సొసైటీ ఉద్యోగుల సమ్మె



కాట్రేనికొన ; సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె ఆదివారం నాటికి 21వరోజుకు చేరింది. గత 20 రోజుల నుండి వివిధ రకాలలొ ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దారుణమని సహకార సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి రామచంద్ర రావు పేర్కొన్నారు కాట్రేనికొన డీసీసీబీ వద్ద 20 రోజుల నుండి రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు కాట్రేనికోన బ్రాంచ్ పరిధిలో ఏడు సంఘముల సీఈఓలు మరియు సిబ్బంది రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు.

పల్లంకుర్రు కందికుప్ప గెద్దనపల్లి కాట్రేనికోన కుండలేశ్వరం ఉప్పూడి చెయ్యేరు సీఈవోలు కే ఎస్ అర్ వి ప్రసాద్ డి రామకృష్ణ రాజు కె సీతారామారావు ఏ ఎస్ ప్రేమేశ్వరరావు కే వి సత్య నారాయణ సుధా వెంకటేశ్వరరావుకే అత్యుత రామరాజు పెను మత్స వరహాలు రాజు గోనెమడతల సత్య కురసాల సురేష్ విత్తనాల శంకర్ మల్లాడి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను మరచిన బాబుకు బుద్ధి చెప్పండి

## ఉత్తర నియెజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కె కె రాజు



కంచరపాలెం : చంద్రబాబూ నీకో దండం... నువ్వు మాకువద్దు అంటూ ఏపీ ప్రజలే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తిరస్కరిస్తారని ఉత్తర నియెజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కె కె రాజు అన్నారు. ఈ మేరకు 40 వార్డ్ మహారానివీది లో నిన్ను నమ్మం బాబు కార్యక్రమం వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షుడు పాల్గొన్నారు. తొలుతగా కాలనీలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చిన అనంతరం స్థానికులతో మాట్లాడుతూ అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. చంద్రబాబు కారణంగానే ఏపీకి ప్రత్యేక హోదా రాలేదని ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే ఏపీకి ప్రత్యేక హోదా కోసం మొదటి నుంచి పోరాడుతున్న ఏకైక నాయకుడని అన్నారు. చంద్రబాబు దుర్మార్గపు పాలనకు రాబోయే ఎన్నికలలో ప్రజలు చరమగీతం పాడతారని జోష్యం చెప్పారు. ఏపీ ప్రజలు చంద్రబాబు చేతిలో రెండోసారి మోసపోవడానికి సిద్దంగా లేరన్నారు. ఏపీకి ఏం చేశాడని చంద్రబాబు మళ్లీ రావాలి అంటూ ప్రశ్నించారు. గడిచిన ఎన్నికల్లో 600 మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రములో షేక్ బాజ్జి, ఉత్తర నియోజక వర్గం యూత్ అధ్యక్షుడు నంబాళ్ల ఈశ్వర రావు, తుళ్ళి చంద్రశేఖర్, కోరువాడా చిన్న, రాయుడు శ్రీను, బూసా రామలక్ష్మి, మరియు స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

# సీనియర్ పాత్రికేయులు మోషేరావు మరణం

అన్నవరం: తూ.గో.జిల్లాలోని మూడు దశాబ్ధాల పైచిలుకు తెలుగు పత్రికా రంగానికి నిరుపమానమైన సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, సామాజిక సేవా ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకుడు, అన్నవరం మాజీ ఉప సర్పంచ్ సరమర్ల మోషే రావు (49) శుక్రవారం రాత్రి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి (జీజీహెచ్) లో తుదిశ్వాస విడిచారు. 1988 నుంచి ఉదయం, ఆంధ్రభూమి, ప్రజాశక్తి వంటి దిన పత్రికలతోపాటు, ధింసా మాసపత్రికకు వ్యాసాలు, వివిధ పత్రికల్లో రాజకీయ విశ్లేషణలు రాయడంలో గత మూడు దశాబ్ధాలుగా మోషేరావు తెలుగు పత్రికా రంగానికి నిరుపమానమైన సేవలందించారు. గత కొంత కాలంగా ఆయన తీవ్రమైన లివర్ సిరోసిస్ వ్యాధితో బాధ పడుతూ చికిత్స పొందుతున్నారు. ఇటీవల తన సహచర ఎన్‌జీఓ మిత్రుడు జాన్ విక్టర్ (రంపచోడవరం) మరణ వార్త ఆయనను తీవ్రంగా కలచి వేసింది. అప్పట్నుంచీ తీవ్ర మనస్తాపానికి గురైన మోషే గత వారం రోజుల నుంచీ మనో వేదనతో తన గదిలోనే ఉండి పోయారని ఆయన భార్య పద్మ తెలిపారు. గురువారం రాత్రి తన గదిలో తలుపులు వేసుకొని నిద్రించిన మోషే ఎంతకూ తన గది తలుపులు తెరవక పోవడంతో శుక్రవారం ఉదయం ఇరుగు పొరుగు వారి సహాయంతో గది తలుపులు తెరచి అపస్మారక స్థితితో పడి ఉండటాన్ని గమనించారు. కుటుంబీకులు హుటా హుటిన మోషేరావును కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఆయన శ్వాస పీల్చడానికి ఇబ్బంది పడుతుండటంతో వైద్యులు పలు విధాలుగా ఆయనకు చికిత్సను అందిస్తుండగా శుక్రవారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో తుది శ్వాస విడిచినట్టు వైద్య వర్గాలు ధృవీకరించాయి. ఆయన అకాలమృతికి అన్నవరం సత్యదేవ జర్నలిస్టు వర్కింగ్ యూనియన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

# వైద్యానికి వుయ్ కేర్ యు ఆర్థిక సహాయం



భీమునిపట్నం: తగరపువలస రాజవీధి నివాసి మాధాబత్తుల సత్యనారాయణ తనయుడు శివరాం(14) విల్సన్ డిసిజ్‌తో భాదపడుతున్నాడు ఈ వ్యాధి 1 లక్ష మందిలో ఒకరి వస్తుంది అని డాక్టర్ చెప్పినట్లు వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. వీరిది చాలా పేద కుటుంబం రెండు సంవత్సరాల నుంచి వైద్యం అందిస్తున్నారు ఈ బాబు ఆరోగ్యం మెరుగు పడుతుందని డాక్టర్ చెబుతున్నారు. మరల వైద్యం కోసం తమిళ నాడు వెళ్తున్నారు. రూ. 50000/- ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు వుయ్ కేర్ యు ని ఆశ్రయించారు అధినేత ఎన్ ఏ రెడ్డి స్పందిస్తూ తగరపువలసలో ప్రతి షాపులో గల డొనేషన్ బాక్స్‌లో మొత్తం రూ.13600/-లు, సన్ స్కూలు చైర్మన్ కైతుపల్లి శ్రీనివాసరావు, విద్యార్థులు కలిసి రూ. 15000/-లు తగరపువలస చిట్టివలస బాలికల హై స్కూల్ విద్యార్థులు రూ.1400/-లు సహాయం అందించారు. ఈ మొత్తం రూ. 30000/- తగరపువలస వ్యాపార వేత్త దుర్గా శేఖర్ వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు వెంపాడ శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 341 రోజులు : 3,648 కిలో మీటర్లు

## అభిమానులు మెచ్చేలా జగన్ పాదయాత్ర



వైసిపి అధినేత జగన్ పాదయాత్ర ముగింపు దశకు వచ్చేసింది. ఇడుపుల పాయ నుండి ఇచ్ఛాపురం దాకా సాగుతున్న జగన్ ప్రజా సంకల్ప యాత్రకు ఘనమైన ముగింపు ఇవ్వటానికి గ్రాండ్ గా ఏర్పాట్లు చేస్తున్నారు. జగన్ అభిమానులకి చిర కాలం గుర్తుండి పోయేలా ముగింపు సభ సిద్ధమవుతోంది. ఇచ్ఛాపురంలో పాదయాత్ర ముగింపుకు గుర్తుగా భారీ స్థూపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇక, ఇదే సభ ద్వారా జగన్ కీలక ప్రకటన చేస్తారనే అంచనాలు ఉన్నాయి. దీంతో..ఇప్పుడు జగన్ అభిమానుల్లో ముగింపు సభ పై ఆసక్తి పెరుగుతోంది. రికార్డు పాదయాత్ర ... ప్రతీకగా భారీ స్థూపం.. వైసిపి అధినేత జగన్ 2017 నవంబర్ 6న ఇడుపుల పాయ నుండి ప్రారంభమైంది. తొలుత ఇది ఆరు నెలల పాటు మూడు వేల కిలో మీటర్లు సాగేలా యాత్ర షెడ్యూల్ ఖరారు చేసారు. అయితే, అనుకున్న సమయం కంటే మరో ఎనిమి ది నెలలు ఆలస్యంగా పాదయాత్ర ముగియనుంది. జనవరి 9న ఇచ్ఛాపురంలో పాదయాత్ర ముగుస్తోంది. అప్పటికి జగన్ మొత్తంగా 341 రోజుల పాటు 3,648 కిలో మీటర్లు యాత్ర చేసిన వ్యక్తిగా రికార్డు స ృష్టించారు. గతంలో వైయస్. టిడిపి అధినేత చంద్రబాబు, జగన్ సోదీరి షర్మిళ సైతం పాదయాత్రలు చేసారు. కానీ, ఇంత దూరం నడించింది మాత్రం జగన్ ఒక్కరే. ఇక, ఇచ్ఛాపురంలో జరిగే పాదయాత్ర ముగింపు సభకు పార్టీ నేతలంతా తరలి రావాలని ఇప్పటి కే పార్టీ పిలుపునిచ్చింది. అదే సమయంలో..పాదయాత్ర కు గుర్తింపు గా ఇచ్ఛాపురంలో నిర్మిస్తున్న స్థూపం సైతం అనేక ప్రత్యేకతలు సంతరించుకుంది. స్థూపం చివరి అంతస్తు డోమ్ నుంచి 15 అడుగుల ఎత్తులో పార్టీ పతాకాన్ని పెడుతున్నారు. స్థూపానికి చుట్టూ ఉన్న ప్రహరీగోడపైన పాదయాత్ర విశేషాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు.

జగన్ పాదయాత్ర చిరకాలం అభిమానుల్లో గుర్తుండి పోయేలా ముగింపు సభను ఏర్పాటు చేస్తున్నారు. ఇందు కోసం యాత్ర సంకల్పాన్ని చాటుతూ స్థూపాన్ని యుద్ధప్రాతిపదికన పార్టీ పూర్తిచేస్తోంది. శ్రీకాకుళంనుంచి ఇచ్ఛాపురం వెళ్తు న్న మార్గంలో జాతీయ రహదారికి ఆనుకుని ఎడమవైపున, అటువైపు బరంపురం నుంచి వస్తున్నప్పుడు కుడివైపున, బహుదానది తీరాన ఈస్థూపం రూపుదిద్దుకుంటోంది. ఇచ్ఛాపురం టౌన్‌కు 2 కిలోమీటర్ల ముందే ఈ స్థూపం కనిపి స్తుంది. పాదయాత్ర చివరిరోజున వైఎస్ జగన్ ఈ స్థూపాన్ని ఆవిష్కరిస్తారు. ఇప్పటికే వైయస్సార్ ప్రజా ప్రస్థానం యా త్ర కు గుర్తుగా ప్రజాప్రస్థాన ప్రాంగణాన్ని నిర్మించారు. ఆతర్వాత వైయస్ షర్మిళ నిర్వహించిన మరో ప్రజా ప్రస్థా నం కూడా ఇచ్ఛాపురంలోనే ముగిసింది. దీనికి గుర్తుగా మరో స్థూపాన్ని కట్టారు. ఇప్పుడు జగన్ యాత్ర ముగింపు కు గుర్తు గా ఈ స్థూపం నిర్మిస్తున్నారు. మూడు అంతస్తుల లెక్కన, పునాది నుంచి 88 అడుగుల ఎత్తులో స్థూపం ఉంటుంది. పునాది నుంచి స్థూపం బేస్ వరకూ 13 జిల్లాలను సూచిస్తూ 13 మెట్లు నిర్మించారు. నాలుగు పిల్లర్లపై 3 అంతస్తుల్లో స్థూపం ఉం టుంది. మొదటి అంతస్తులో వైయస్‌జగన్ పాదయాత్ర ఫొటోలు ఉంటాయి. రెండో అంతస్తులో వైయస్సార్ ఫొటోలు ఉంటాయి. చివరి అంతస్తు వ ృత్తాకార ఆక ృతిలో ఉంటుంది. జగన్ ప్రసంగం..ప్రకటన పైనే ఆసక్తి..! జగన్ తన పాదయాత్రలో మొత్తం 134 నియోజక వర్గాలు కవర్ చేసారు. అందులో భాగంగా 2,516 గ్రామాలు, 231 మండ లాలు, 54 మున్సిపాల్టీలు, 8 కార్పోరేషన్ల మీదుగా ఈ యాత్ర సాగింది. ఇక, యాత్రలో మొత్తం 124 బహిరంగ సభల్లో జగన్ ప్రసంగించారు. ఇక, 55 ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ప్రతిష్ఠాత్మక పాదయాత్ర ముగింపు సభలో జగన్ ప్రసంగం పై ఆసక్తి నెలకొంది. ఈ సభ ద్వారా జగన్ కీలక సందేశం ఇస్తారని..ముఖ్యమైన ప్రకటనలు ఉంటాయని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో..జగన్ అభ్యర్ధులను ఏమైనా ప్రకటిస్తారా..లేక ప్రత్యేక హెూదా పై మలి విడత పోరాట కార్యాచరణ ఖరారు చేస్తారా అనే చర్చ సాగుతోంది. త్వరలోనే ఢిల్లీలో జగన్ ఏపికి ప్రత్యేక హెూదా కోసం ఆమరణ దీక్ష కు దిగుతున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి. పాదయాత్ర ముగింపు సభ ద్వారా..వచ్చే ఎన్నికలకు జగన్ పూర్తి స్థాయి లో సమర శంకం పూరిస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు.





విజయ్ మాల్యా ఆర్థిక నేరస్తుడే...

# ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు

## ముంబై ప్రత్యేక కోర్టు



బ్యాంకులకు వేల కోట్ల రుణాలు ఎగవేసి లండన్‌లో తలదాచుకుంటున్న లిక్కర్ బ్యారన్ విజయ్ మాల్యాను ముంబై ప్రత్యేక కోర్టు పారిపోయిన ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. తన ఆస్తులను అన్నిటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చని ఆర్డర్ పాస్ చేసింది. కోర్టు ఇచ్చిన ఆర్డర్ పై స్టే ఇవ్వాలని తను అప్పీలు చేసుకునేందుకు మరింత సమయం ఇవ్వాలన్న మాల్యా అభ్యర్థనను కోర్టు తోసి పుచ్చింది. కేసు విచారణను 5 ఫిబ్రవరికి వాయిదా వేసింది. కోర్టు ఇచ్చిన ఆర్డర్‌తో ఆర్థిక నేరగాళ్లకోసం కొత్తగా తీసుకొచ్చిన చట్టంలో తొలి ఆర్తిక నేరస్తుడిగా విజయ్ మాల్యా నిలిచాడు.

ఆర్థిక నేరగాళ్ల కోసం కొత్త చట్టాన్ని ప్రభుత్వం గతేడాది ఆగష్టులో తీసుకొచ్చింది. ముంబైలోని ప్రత్యేక కోర్టులో విజయ్ మాల్యాను ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించాలని ఆయన కేసులను విచారణ చేస్తున్న ఈడీ అప్లికేషన్ దాఖలు చేసింది. కేసును విచారణ చేసిన ప్రత్యేక కోర్టు ఈడీ పెట్టిన అప్లికేషన్‌కు అనుకూలంగా విజయ్ మాల్యాను పారిపోయిన ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కోర్టులో మాల్యా కేసు విచారణకు వచ్చింది. మాల్యాను ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించి అతని ఆస్తులను స్వాధీనం చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఈడీ న్యాయస్థానాన్ని కోరింది. ప్రస్తుతం లండన్‌లో ఉన్న విజయ్ మాల్యాను భారత్‌కు తీసుకొచ్చే ప్రయత్నాల్లో భాగంగా వెస్ట్‌మిన్‌స్టర్ మెజిస్ట్రేట్ కోర్టు డిసెంబరులో బెయిల్ మంజూరు చేసింది. తదుపరి విచారణ వచ్చే వరకు మాల్యా బెయిల్‌పైనే తిరిగే అవకాశం ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా పలు బ్యాంకుల వద్ద రుణాలు తీసుకొని వాటిని తిరిగి చెల్లించకుండా యూకేకు 2016లో మాల్యా పారిపోయారు. దీనిపై అభియోగాలు నమోదయ్యాయి. ప్రస్తుతం ఆయన్ను భారత్‌కు తిరిగి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## నూతన ప్రత్యామ్నాయ రాజకీయాలే శరణ్యం

**– పిలుపునిచ్చిన అఖిల పక్షాలు**



చోడవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను తిప్పి కొట్టాలంటే నూతన ప్రత్యామ్నాయ రాజకీయాలే శరణ్యమని సి.పి.ఐ., సి.పి.ఎం., అఖిల పక్షాలు పిలుపునిచ్చాయి. స్దానిక రాంబాబు కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సదస్సులో సి.పి.ఐ. జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యమంటూ ఎన్నికల ముందు మాయమాటలు చెప్పడం, ఆ తరువాత మోసం చేస్తున్న బూర్జువా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. ఎ.పి.కు ప్రత్యేక హెూదా వామపక్ష పార్టీలతోనే సాధ్యమని స్పష్టం చేసారు. ఎన్నికల ముందు ఎవరు మట్లాడినా, ప్రజల బలహీనతలను ఓటు బ్యాంకు చేసుకోడానికేనని తెలియజేసారు. అటువంటి రాజకీయ నాయకులను నమ్మి మరోసారి ప్రజలు మోసపోకూబదని హితవు పలికారు. అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని పేరు చెప్పి అమరావతిలో వేలాది ఎకరాల పంట భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్న అధికార తెలుగుదేశం పార్టీ నిచ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. గ్రామాల్లో జన్మభూమి కమిటీల నియామకంతో తెలుగు తమ్ముళ్లు మాత్రమే లబ్ది పొందారని తెలియజేసారు. ప్రజాసంక్షేమ పథకాల్లో కోత పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాల నీచ ధోరణికి చరమగీతం పాడాల్సిందిగా పిలుపునిచ్చారు. దళితులు, స్త్రీలపై పెరుగుతున్న హత్యా రాజకీయాలపై ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. ప్రభుత్వం ఆన్‌లైన్ మోసాలు అరికట్టాలంటే నూతన ప్రత్యామ్నాయం అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు జనపరెడ్డి నానాజీ, ఐద్వా నాయకురాలు ప్రభావతి, సి.పి.ఎం. నాయకులు డి.వెంకన్న, గూనూరు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ స్కూలో అలరించిన కళాదర్శన్



రావులపాలెం : అనునిత్యం చదువులో మునిగితేలే ఆటపాటల్లో తమ ప్రతిభ కనబర్చేందుకే ఇటువంటి కళాదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ ముల్లారావు తెలిపారు. శుక్రవారం స్థానిక సిద్దార్థ స్కూలు ప్రాంగణంలో డైరెక్టర్ ముల్లారావు అధ్యక్షతన కళాదర్శన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్ధులు, తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతూ తమ విద్యార్ధులు అన్ని రంగాల్లో తమదైన శైలిలో ప్రదర్శనలు ఇస్తూ అన్నింటా ముందుంటున్నారని, అదేవిధంగా తమ ప్రతిభను వెలికితీసేందుకు కళాదర్శన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్ధులు విద్యార్ధుల తల్లిదండ్రులతో పాఠశాల ప్రాంగణంలో యాక్టివిటీ డేన్స్, యోగా, మ్యూజికల్ డ్యాన్స్, కరాటే, స్పైడర్‌మెన్, తెలుగు మెలోడీ సాంగ్స్, ట్రైబల్ డ్యాన్స్, ఎరోబిక్ వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్ధులను, తల్లిదండ్రులను మంత్రముగ్ధుల్ని చేసాయి. విద్యార్ధులు వివిధ వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భముగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మిరిమిట్లు గొలిపే లైటింగ్, పూల అలంకరణ చూపరులను కట్టిపడేసాయి. ఈ సందర్భముగా ఇంతటి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఏవో ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పిఇటి, ఆఫీసు సిబ్బంది అందరినీ అభినందించారు.

## ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**– జన్మభూమిలో అధికారుల పిలుపు**



చోడవరం : ప్రజా సంక్షేమ పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు కె.వి. రవికుమార్ గ్రామస్దులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 6వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని శనివారం మండలంలో అంకుపాలెం, శ్రీరామపట్నం, దామునాపల్లి, ఖండేపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దారు రవి మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం అధికారులు సూచించిన నిభంధనల పాటిస్తే సత్వరం లబ్ది చేకూరుతుందని తెలియజేసారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలు (రేషను కార్డులు, ఫించన్లు, హౌసింగు తదితరమైన వాటి) కోసం దరఖాస్తు చేసుకుంటే, 15 రోజుల్లోగా వాటన్నింటిని పరిశీలించి మంజూరు చేయగలమని తెలిపారు. గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 70 శాతం వ్యాధులు అపరిశుభ్రతతోనే వస్తాయని, అనారోగ్యం కారణంగా కుటుంభాలు ఆర్దికంగా నష్టపోతున్నారన్నారు.

ప్రజా సమస్యలపై అధికారుల ను నిలదీసే కంటే వాటిని బాధ్యతగా తీసుకొని, అధికారులతో ఆయా పనులు చేయించుకోవా ల్సిందిగా పిలుపునిచ్చారు. ప్రభుత్వ పశువుల ఆసుపత్రి గోవాడలో ఉండటం వలన పలు ఇబ్బందులు పడుతున్నట్లు శ్రీరామపట్నం గ్రామస్దులు తహశీల్దారుకు ఫిర్యాదు చేసారు. అలాగే ఉపాధి హామీ కూలీ డబ్బుల కోసం అధికారులను నిలదీసారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ.ఆర్డీ ఆంజనేయులు, ఎ.ఒ. బి.సత్యశ్యా మల, పలువురు మండల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జములపల్లిలో నేటి నుంచి ఇంటింటికి నీటి సరఫరా

**ప్రారంభించనున్న మేఘా ఇంజనీరింగ్ ఛైర్మన్ పీపీ రెడ్డి**



పిఠాపురం : ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని నిజం చేస్తున్నారు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ పీపీ రెడ్డి. తాను పుట్టిన ఊరిపై మమకారంతో తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం మండలం జములపల్లిలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేసిన పీపీ రెడ్డి ఆదివారం ఉదయం 11గంటలకు గ్రామంలో ఇంటింటికి మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించనున్నారు. పథకం ఫలప్రదంగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రస్తుతం గ్రామంలోని 2వేల మంది ప్రజలు గ్రామ వీధి కుళాయిల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ఇక నుంచి వారికి ఆ సమస్య తీరనుంది. ప్రతి ఇంటికి మేఘా ఇంజనీరింగ్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నీటి కుళాయిలను ఏర్పాటు చేసింది. గ్రామంలోని ఎనిమిది వందలకు పైగా ఇళ్లకు సుమారు వెయ్యి నీటి కుళాయిలను ఫెరల్ పద్ధతిని వినియోగించి అమర్చామని మేఘా ఇంజనీరింగ్ సంస్థ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు.

ఈ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో మేఘా ఇంజనీరింగ్ సంస్థ వినియోగించింది. ఎవరైనా ఎక్కువ నీటిని పొందవచ్చు నే ఉద్దేశ్యంతో ఎలక్ట్రిక్ మోటార్లు బిగించినా అవి పనిచేయవు. ఇది ఈ విధానం యొక్క ప్రత్యేకత. గ్రామంలోని ప్రతి ఇంటికి నీటిని సరఫరా చేసేందుకు ఇప్పటికే గ్రామ పంచాయితీ నిర్మించిన రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను ఆధునీకరించి వినియోగించను న్నారు.

గ్రామంలో ప్రతి ఇంటికి నీటి సరఫరాకు అనుగుణంగా అత్యంత నాణ్యమైన పైపులను వినియోగించి గ్రామంలో ఎనిమిది కిలోమీటర్ల మేర పైపులైన్ వేశారు. గ్రామస్థుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఇప్పటికే రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను మేఘా ఇంజనీరింగ్ ఛైర్మన్ పీపీ రెడ్డి ఏర్పాటు చేశారు. వాటి ద్వారా గ్రామస్తులు పరిశుభ్రమైన నీటిని పొందుతున్నారు.

తమ సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఇప్పటికే 12 కిలోవాట్ల సామర్థ్యంతో కూడిని సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను గ్రామంలో పీపీ రెడ్డి ఏర్పాటు చేశారు. గ్రామస్తులు తమ ఇళ్లలో జరిగే వేడుకలకు వినియోగించుకునే విధంగా అన్ని వసతులతో కూడిన కల్యాణ మండపా న్నీ నిర్మించారు. కల్యాణ మండపానికి అవసరమైన అదనపు సౌకర్యాలు ప్రస్తుతం కల్పించారు. ఇప్పటికే గ్రామంలో సిమెంట్లు రోడ్లు నిర్మించటంతో పాటు, మరుగుదొడ్లు లేని ఇళ్లకు ఆ సౌకర్యాన్ని పీపీ రెడ్డి మేఘా ఇంజనీరింగ్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా కల్పించారు.

## బాలికల దాడులపై
## హైకోర్టు మహిళా న్యాయమూర్తితో విచారణ జరిపించండి

**చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్**



విశాఖపట్నం: చిత్తూరు జిల్లా పీలేరు మండలం భూమక్కవారం పాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారి విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడినవారిని తక్షణమే ఉరితీయాలని, ఈ దాడులపై హైకోర్టు మహిళా న్యాయమూర్తితో విచారణ జరిపించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం డిమాండ్ చేశారు.

ఈ దుర్ఘటనపై స్పందించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం చిత్తురు జిల్లా కమిటీ అక్కడ బాలలతో మాట్లాడగా చుట్టు ప్రక్కల గ్రామాల యువకులను పాఠశాలకు రప్పించుకొని అసాంఘిక కార్యక్రమాలు నడుపుతున్న ఉపాధ్యాయుడు ప్రతాప్‌కుమార్‌పై చర్యలు చేపట్టకపోవడం బాలల హక్కులకు విఘాతమన్న విషయాన్ని అక్కడి బాలల ఫోరం సభ్యులతో చెప్పారన్నారు. ఈ ఉపాధ్యాయునిపై తక్షణమే పోక్సో చట్టం 2012ని అనుసరించి వివిధ సెక్షన్ల క్రింద నాన్‌బెయిల్ అరెస్టును అమలుచేయాలన్నారు. ఈ సంఘటన వివరాలను పూర్తిగా సేకరించిన చిత్తూరు సిఆర్‌పిఎఫ్ సభ్యుల నివేదికను, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, పోలీస్ డిజిపి. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళతామన్నారు.

రండి తిలకించండి     ఆస్వాదించండి     ఆనందించండి








# 17వ యానాం ప్రజా ఉత్సవాలు & 20వ ఫలపుష్పప్రదర్శనలకు ఆహ్వానం

నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆనందంగా గడపాలని సదుద్దేశ్యంతో మూడు రోజులు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉత్సవాలను ప్రారంభించుటకు విచ్చేయుచున్న గౌరవ పుదుచ్చేరి ముఖ్యమంత్రి **శ్రీ వి. నారాయణ స్వామి గారికి**, గౌరవ పర్యాటకశాఖా మంత్రి **మల్లాడి కృష్ణారావు గారికి**, గౌరవ స్పీకర్ **వి. వైథిలింగం గారికి**, గౌరవ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ఎమ్. కందస్వామి గారికి, గౌరవ **డిప్యూటీ స్పీకర్ శివకొందు గారికి**, ఢిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి **ఎ. జాన్ కుమార్ గారికి**, డవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ అన్బరస్ గారికి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ **కార్తికేయ మిశ్రా గారికి**, హౌసింగ్ కార్యదర్శి **శ్రీ పి. జవహర్ గారికి**, పర్యాటక శాఖ కార్యదర్శి **శ్రీ పార్తిబన్ గారికి**, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ప్రవిమల్ అభిషేక్ గారికి, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ **శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి గారికి**, డెరెక్టర్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ **శ్రీ రామన్ గారికి** మరియు ఇతర అధికారులకు ముగింపు ఉత్సవాలలో పాల్గొంటున్న ఏలూరు రేంజ్ డి.ఐ.జి. శ్రీ టి. రవికుమార్ మూర్తి గారికి, డైరెక్టర్, పర్యాటకశాఖ, పుదుచ్చేరి శ్రీ మహ్మద్ మాన్సూర్ గారికి, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ బాలగాంధి గారికి, మున్సిపల్ కమీషనర్ గౌరీ సరోజ గారికి ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్న వివిధ శాఖల అధికారులకు, యానాం పురప్రజలకు, కళాభిమానులకు ఇదే మా స్వాగత సుమాంజలి.

## కార్యక్రమములు

సా॥ 4 గంటలకు : ప్రజా ఉత్సవముల ప్రారంభ వేడుకలు
శ్రీమతి హైమావతి సురేష్ శిష్యబృందం, యానాం ప్రజా ఉత్సవాల స్వాగత గీతం
**వివిధ రంగాలలో నిష్ణాతులకు సన్మానాలు - సన్మాన గ్రహీతలు :**
కళాతపస్వి డా॥ టి. సుబ్బరామిరెడ్డి గారు, రాజ్యసభ సభ్యులు
విశ్వనట భారతి శ్రీమతి విజయశాంతి గారు, ప్రముఖ సినీ నటీమణి
డా॥ ఈ. శంకరరావు గారు, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సి.ఇ.ఓ., ఐ.ఎఫ్.సి.ఐ., న్యూ ఢిల్లీ.
డా॥ టి. సంజీవరావు గారు, కార్యదర్శి, చెన్నపురి తెలుగు వాణి, చెన్నై
శ్రీ కందుకూరి 100వ వర్ధంతి సందర్భంగా డా॥ టి. సంజీవరావు గారు రచించిన క్రాంతి ధర్మి కందుకూరి పుస్తకావిష్కరణ

సాంస్కృతిక కార్యక్రమములు
పాటల పోటీల విజేతల గానాలాపన ( సినిమా & ఘంటశాల పాటలు)
నృత్యపోటీల గెలుపొందిన వారిచే ప్రదర్శనలు
మల్‌కత్ సింగ్, ముంబయి వారిచే " డ్యాన్స్ ప్రోగ్రామ్" - ట్రాక్ సింగర్ నవ్య, భువనేశ్వర్ గార్లచే " మ్యూజిక్ షో "- పూరీ,ఒరిస్సా వారిచే మాల్కమ్ డ్యాన్స్ పోగ్రామ్

ది. 7-1-2019 (సోమవారం) సా॥ 5 గం॥ల నుండి
సాంస్కృతిక కార్యక్రమములు
కోల్‌కత్తా కళాకారులచే " డ్యాన్స్ ప్రోగ్రామ్ "
కోల్‌కత్తా కళాకారులచే " ఫ్యాషన్ షో "
ఛానల్ డ్యాన్స్ గ్రూప్, హైదరాబాద్ కళాకారులచే " ఫిల్మీ డ్యాన్స్" ప్రోగ్రామ్
జబర్దస్త్ ఫేమ్ నాగిరెడ్డి గారిచే **మిమిక్రీ ప్రోగ్రామ్**
ప్రత్యేక డ్యాన్స్ ప్రోగ్రామ్,
నృత్యపోటీలలో గెలుపొందిన స్థానిక కళాకారులచే ప్రదర్శనలు

ది. 8-1-2019 (మంగళవారం) సా॥ 4 గం॥ నుండి ఉత్సవాల ముగింపు వేడుకలు
సా॥ 5 గం॥ నుండి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు
స్వరాంజలి (సినీ ఆర్కెస్ట్రా) (ఎమ్. ఎమ్. శ్రీలేఖ, గీతామాధురి, శ్రీకృష్ణ, మాళవిక, కృష్ణ చైతన్య, హనుమాన్ మొదలగువారు)
టి.వి. కళాకారులచే కామెడి పేరడీ





దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రాంతీయ పరిపాలనాధికారి, యానాం
కె. శివశంకర మురుగన్, డిప్యూటీ డైరెక్టర్, వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ, యానాం

పర్యాటక శాఖ, పుదుచ్చేరి
వ్యవసాయ & రైతుల సంక్షేమ శాఖ, పుదుచ్చేరి

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com